


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శనివారం 17-06-2023 సంపుటి : 04 సంచిక : 253 పేజీలు : 8 వెల : రూ 3-00

## రాష్ట్రాల వారీ గణాంకాలు చూస్తే 'జీఎస్టీ'లో ఏపీ అగ్రస్థానం

### ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



అమరావతి టీడీపీ పాలన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో పరిపాలన, ఆర్థిక పరిస్థితిపై చర్చకు సిద్ధామా ? ఏపీ ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు, యనమల తలో మాటా తగదు. స్పష్టత ఉంటే చర్చకు రావాలని చంద్రబాబు, యనమలకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సవాల్ విసిరారు. పాలన రాదు, ఆదాయం లేదు అంటూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలు బాధ్యతారాహిత్యం. పథకాలు ఇస్తే ఉచితాలు అంటున్నారు.. టీడీపీ ఇచ్చిన హామీలు ఉచితాలు కావా? తమకంటే ఎక్కువ ఇస్తామని ఇప్పుడు చెబుతున్నారు..మేం ప్రజలకు నేరుగా ఇస్తే ఉచితం, మీరిస్తే సముచితమా? పాలన రాదనేవారికి గడచిన నాలుగేళ్లుగా పన్ను వసూళ్లు పెరగడమే సమాధానమని మంత్రి అన్నారు. గతంలో కంటే మెరుగ్గా రహదారులపై ప్రభుత్వం వ్యయం చేసిందని అసెంబ్లీలో ఆధారాలతో సహా వెల్లడించాం. కర్ణాటకలో జీఎస్టీ పెరుగుదల 1 శాతం కన్నా తక్కువ పెరుగుదల. మహారాష్ట్ర దేశంలో రెండో స్థానంలో ఉన్నా, రాష్ట్ర జీఎస్టీ కూడా 1 శాతం తక్కువే. సెంట్రల్ జీఎస్టీతో పోలిస్తే ఏపీలో 4 శాతం మేర అదనంగా పన్ను వసూళ్లు. కోవిడ్ విపత్తు ఉన్నా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా మెరుగ్గా ఉంది. ఎన్నో కీలక సంస్కరణలతో పన్నుదారులకు అన్నివిధాల అండగా ప్రభుత్వం వుంది. అందువల్లనే పన్నువసూలులో ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసింది. వాణిజ్య పన్నుల శాఖలోనూ చాలా సంస్కరణలు అమలు చేశాం. 'డీలర్ ఫ్రెండ్లీ' సీఎం జగన్ నాయకత్వంలోని ప్రభుత్వ విధానం. చీఫ్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ కార్యాలయం ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నాం. ట్రేడర్లు, డీలర్లు వెంటపడి పన్నులు కట్టించడం కంటే వారే స్వయంగా పన్నులు చెల్లించే వ్యవస్థను తీసుకువచ్చాం. రోడ్లపై వేధించే చర్యలు, ఆకస్మిక తనిఖీలు ఎక్కడా లేవు. ఎక్కడైనా పొరపాట్లు జరిగిందని పరిశీలన చేసి నిర్ధారించుకున్న తర్వాతే తనిఖీలు చేస్తున్నారు. 2022-23లో రూ. 28,103 కోట్లు పన్నులు ద్వారా వసూలు అయ్యాయి. అంతకు ముందు ఏడాది 2021-22లో రూ. 23,386 కోట్ల వసూలు. ఇన్వర్ట్ పిరమిడ్ తరహాలో పాలన విధానం వాణిజ్య పన్నుల శాఖలో అమలు చేస్తున్నాం. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎప్పుడో ఒకసారి మాత్రమే వేతనాలు ఆలస్యం. కొన్ని విపత్కర పరిస్థితుల్లో పేద ప్రజల క్షేమమే మా ప్రథమ లక్ష్యం కూడా. పారదర్శకంగా నిర్ణయాలు అమలు కావాలనే సంస్కరణలు చేపట్టామని అన్నారు. ఒక రోడ్డు ఇబ్బందిని చూపించి, రాష్ట్రమంతా అలాగే ఉన్నట్లు రాయడం దారుణం. ప్రభుత్వ శాఖల విధులు బాధ్యతల్లో 'పిరమిడ్' విధానం. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఆలోచనతో కూడిన ఆచరణలు. విజిలెన్స్, ఎన్ఫోర్స్ మెంట్ ,ఆడిట్, రిజిస్ట్రేషన్ల వేర్వేరుగా విభజించి పారదర్శకతను పెంచాం. వ్యక్తులపరంగా పొరపాట్లు జరగకూడదని ఈ తరహా విధానం. అధికారులకు కూడా ఈ విభజించిన పద్ధతి ఓ వెసులుబాటు. పన్నులకు సంబంధించి బకాయిలను పరిష్కరించడం కోసం 'లీగల్ సెల్' ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ గిరిజా శంకర్, అడిషనల్ కమిషనర్ కృష్ణమోహన్, కమిషనర్ రవిశంకర్, తదితరులు హాజరయ్యారు.

## ఇది మహాయజ్ఞం.. దేవుడు నాకిచ్చిన అవకాశం



కృష్ణా: రాష్ట్ర సర్కార్ నిర్మిస్తోంది జగనన్న కాలనీలు కాదని.. ఏకంగా ఊర్లు కడుతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు.గుడివాడలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన లబ్ధిదారులు, ఏపీ ప్రజానికాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.అధికారంలోకి వస్తే ఉచితంగా టిక్కడో ఇళ్లు కట్టిస్తామన్న హామీని నెరవేర్చాం. ప్రతీ లబ్ధిదారునికి రూ. 7 లక్షల ఆస్తిని ఉచితంగా ఇచ్చాం. అక్కచెల్లెమ్మల చేతిలో రూ. 6 నుంచి 15 లక్షల దాకా ఆస్తి పెట్టాం. పేదలకు 300 అడుగుల టిడ్కో ఇళ్లు ఉచితంగా లబ్ధిదారులకు ఒక్క రూపాయితో ఇస్తామని చెప్పాం. లేవుట్ 257 ఎకరాల స్థలం సేకరించి ఒక పక్కన టిడ్కో ఇళ్లు, మరోపక్క ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం చేస్తున్నాం. వీటన్నింటి మధ్య ఈరోజు కొత్త గుడివాడ నగరం కనిపిస్తోంది.గుడివాడలో మొత్తంగా 13,145 మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలిచ్చాం. 8,912 టిడ్కో ఇళ్లతో కలిపి 16,240 ఇళ్లు, కుటుంబాలు నివాసం ఉండబోతున్నాయి. 16,240 కుటుంబాలు.. ఇంటికి కనీసం ముగ్గురు వేసుకున్నా 40 వేల పైచిలుకు జనాభా ఇక్కడే కాలనీలో నివాసం ఉండబోతోంది. రూ. 800 కోట్ల రూపాయలతో 8,912 ఇళ్లు ఈరోజు కట్టడమే కాకుండా కట్టిన ఇళ్లను నా అక్కచెల్లెమ్మలకు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. 178 ఎకరాల్లో 7,728 ఇళ్ల స్థలాలను, ఇళ్లులేని నా నిరుపేద అక్కచెల్లెమ్మలకు ఇళ్లస్థలాలు కూడా ఇచ్చాం.? ప్రతి లబ్ధిదారుకి 1.1 సెంటు ఇచ్చాం. 7 లక్షల రూపాయలు అక్కచెల్లెమ్మల చేతిలో పెట్టడం జరిగింది. జూలై 8వ తేదీన 8,859 ఇళ్ల పట్టాలకు అదనంగా మరో 4,200 ఇళ్లు కూడా మంజూరు చేస్తున్నాం. ప్రతి పేద కుటుంబం కూడా బాగుపడాలనే బాధ్యతతో అడుగులు వేస్తున్నాం. ఇదే గుడివాడకు ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన అల్లుడు ఉన్నాడు. తన 14 ఏళ్ల పాలనలో ఇక్కడి పేదలకు కనీసం ఒక్కరికంటే ఒక్కరికి కూడా ఇళ్ల పట్టాలిచ్చిన దాఖలాలు లేవు. ఒక్క పేదవాడికి కూడా ఒక సెంటు ఇచ్చిన దాఖలాలు లేవు. బాబు పాలనకు భిన్నంగా పేదల ప్రభుత్వంగా ఈ ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నాం. అక్కచెల్లెమ్మల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 30,60,000 ఇళ్లపట్టాలివ్వడం జరిగింది. ఇప్పటికే 21 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. మనం నిర్మిస్తున్న జగనన్న కాలనీలు



17,000.. ఇప్పటికే పూర్తయిన ఇళ్లు 5,52,000. అక్కచెల్లెమ్మల పేరుతో ఇచ్చిన ఒక్కో ఇంటి విలువ కనీసం రూ.2.5 లక్షల నుంచి రూ.10 లక్షల దాకా ఉంటుంది. మనం ఇచ్చిన ఇళ్ల స్థలాల విలువ 30,60,000 ఇళ్ల పట్టాల మీద 75,000 కోట్ల రూపాయల ఆస్తులు అక్కచెల్లెమ్మలకు అందజేస్తున్నాం. ఒక్కో ఇంటిని 2.70 లక్షలతో ఇంటిని కడుతున్నాం. డ్రెయిన్లు, రోడ్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్కు లక్ష ఖర్చు.స్థలం విలువ 6 లక్షల నుంచి 10 లక్షలు, 15 లక్షల దాకా కూడా పోతుందని చెప్పడానికి గర్వ పడుతున్నా. ఇళ్ల మహాయజ్ఞం ద్వారా 2 - 3 లక్షల కోట్ల ఆస్తిని ప్రతి అక్కచెల్లెమ్మల చేతిలో పెడుతున్నాం. దేవుడు నాకిచ్చిన అవకాశానికి ఇంతకన్నా సంతోషం ఉంటుందా. కొంత మందికి ఈర్ష్య ద్వేషం ఎక్కువయ్యాయి. నిరుపేదలకు నివాసం ఉండే 300 చ.అ. ప్లాట్ కట్టడానికి అయ్యే ఖర్చు అడుగుకు 2వేలు. ఒక్కో ప్లాట్ కు దాదాపు 5.75 లక్షలు కట్టడానికి, మౌలిక సదుపాయాలకు మరో లక్ష. 300 అడుగులు 6.75 లక్షలు ఖర్చయ్యే ప్లాట్ కు కేంద్రం 1.50 లక్షలు ఇస్తే రాష్ట్రం 1.5 లక్ష ఇస్తోంది. మిగిలిన 3 లక్షల రూపాయలు చంద్రబాబు హయాంలో పేద వాడి పేరు మీద అప్పుగా రాశారు. ప్రతి నెలా 3 వేలు 20 ఏళ్లపాటు పేదవాడు కడుతూ పోవాలి. పేదవాడు 300 అడుగుల ఇంటిని సొంతం చేసుకొనేందుకు 7.20 లక్షలు జేబు నుంచి కట్టాలి. అది చంద్రబాబు హయాంలో తెచ్చిన టిడ్కో పథకం. చంద్రబాబు హయాంలో.. నేల మీద ఇళ్లు లేవు, పట్టాలేదు, ఉచితంగా ఇచ్చింది అంతకన్నా లేదు. కానీ మీ బిడ్డ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 300 చ.అ.లో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లు 1,43,600 ఇళ్లు. అన్ని హక్కులతో ఫ్రీ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నాం. వీటి విలువ 6.75 లక్షలు. వీటిని ఒక్క రూపాయికే ఇస్తున్నాం. 365 చదరపు అడుగలకి సంబంధించి గతంలో ఇదే మాదిరిగా లెక్కలు కట్టారు. రాష్ట్రం, కేంద్రం ఇస్తున్న 3 లక్షల సబ్సిడీకి అదనంగా 365 చ.అ. వాటికి 50 వేలు కట్టించుకున్నారు. మీ బిడ్డ వచ్చిన తర్వాత 3 లక్షలు ఇవ్వడమే కాకుండా ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కోసం లక్ష, మరో 25 వేలు కలిపి ప్రతి పేద వాడికి 4.25 లక్షలు సబ్సిడీ ఇస్తున్నాం. 430 చ.అ. తీసుకున్న ప్రతి పేద వాడికీ 3 లక్షలు కాకుండా, డిపాజిట్ లక్ష నుంచి 50 వేలకు తగ్గించాం. రూ. 4.50 లక్షల సబ్సిడీ ఇస్తున్నాం.టిడ్కో ఇళ్ల ద్వారా అక్కచెల్లెమ్మల కుటుంబాలకు ప్రభుత్వం 16,601 కోట్లు ఖర్చు భరిస్తోంది. ఇది వాస్తవం.

## విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా 68 కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం



ఇపిడిసిఎల్ అధికారులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష
డిస్కంల పరిధిలో విద్యుత్ బకాయిలపై దృష్టి సారించాలి
కోర్ట్ లో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి
విద్యుత్ పంపిణీ నష్టాలను తగ్గించుకోవాలి
కోస్తా ప్రాంతంలో పీక్ లోడ్ పై పరిశ్రమల నిర్వాహకులతో సమావేశాలు
ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు ప్రాధాన్యత ఇవ్వాలి
జగనన్న హౌసింగ్ కాలనీల్లో విద్యుతీకరణ పనులు వేగవంతం చేయాలి
33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంలో అలసత్వం తగదు
సర్కిళ్ళ పరిధిలో ఎస్ఇలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి
విశాఖ సర్కిల్ పరిధిలో జగనన్న హౌసింగ్ కింద లక్ష కొత్త ఇళ్ళు
మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అమరావతి: విద్యుత్ పంపిణ సంస్థలు పంపిణీ నష్టాలను సాధ్యమైనంతగా తగ్గించుకోవాలని రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం ఇపిడిసిఎల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, అదే క్రమంలో విద్యుత్ బకాయిల విషయంలోనూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమలకు సంబంధించిన పెండింగ్ బకాయిలును వసూలు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. అలాగే న్యాయస్థానాల్లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.ఇపిడిసిఎల్ పరిధిలో 33 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణం పనులు మందకొడిగా జరుగుతుండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్ళ పరిధిలో సాంకేతికంగా ఎక్కడైతే లో ఓల్టేజీ సమస్య ఉందో పరిశీలించి, అక్కడ మాత్రమే కొత్త సబ్ స్టేషన్లను నిర్మించాలని సూచించారు. 33 కెవి సబ్ స్టేషన్లు మంజూరు చేసినా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని, కాంట్రాక్ట్ ను రద్దు చేయాలని ఆదేశించారు. కోస్తా ప్రాంతంలో పీక్ లోడ్ పరిస్థితిని చక్కదిద్దేందుకు పరిశ్రమల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించాలని కోరారు.జగనన్న హౌసింగ్ కాలనీల్లో విద్యుద్దీకరణ పనులను వేగవంతం చేయాలి. ఎస్పీడిసిఎల్ పరిధిలో వినియోగదారులకు అందిస్తున్న సేవల కోసం ప్రత్యేకంగా వెబ్ పోర్టల్ ను ఏర్పాటు చేశారని, అదే మాదిరిగా ఇపిడిసిఎల్ లోనూ ఆన్‌లైన్ లో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులు వచ్చేలా అవగాహన పెంచాలని, సచివాలయ స్థాయిలో ఎనర్జీ అసిస్టెంట్ ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.విద్యుత్ భద్రతపై సిబ్బందికి శిక్షణ కల్పించాలి. ప్రమాదాల నివారణకు పోల్ టు పోల్ సర్వే చేయాలి. లూజ్ లైన్లను మార్చడంతో పాటు పాడైపోయిన కండక్టర్ లను ఎప్పటికప్పుడు మార్చాలని సూచించారు. ఈదరు గాలుల వల్ల విద్యుత్ స్థంబాలు పడిపోయి, విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సందర్భాల్లో కొన్నిచోట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై అధికారులు యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేయాలని ఆదేశించారు.గోదావరిజిల్లాల్లో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉందని, కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో లో ఓల్టేజీ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. అలాగే విశాఖ సర్కిల్ పరిధిలో కొత్తగా జగనన్న కాలనీల్లో లక్ష ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసుకుంటున్నాయని, వాటికి అవసరమైన విద్యుత్ ను అందించేందుకు కొత్తగా 68 సబ్ స్టేషన్లను మంజూరు చేశామని, త్వరలోనే వాటికి టెండర్లు పిలుస్తామని తెలిపారు.ప్రస్తుతం రోజుకు 250 ఎంయుల విద్యుత్ డిమాండ్ ఉందని, దానికి అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తూ, కోతలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యంను మెరుగుపరుచుకుంటే, సబ్ స్టేషన్లు ఏర్పాటు, విద్యుత్ లైన్ల నిర్మాణంను కూడా ప్రణాళికాయుతంగా చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ఇంధన శాఖ స్పెషల్ సిఎస్ విజయానంద్, జెన్కో ఎండి కెవిఎన్ చక్రధర్ బాబు, ఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ తదితరులు హాజరయ్యారు.

## తిరుపతిలో భారీ అగ్నిప్రమాదం

తిరుపతి, జూన్ 16, తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగింది. ఫొటో ఫ్రేమ్స్ తయారీ షాప్‌లో ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఘటనాస్థలికి సమీపంలో గోవిందరాజు స్వామి ఆలయ రథం ఉండడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగింది. ఫొటో ఫ్రేమ్స్ తయారీ షాప్‌లో ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఘటనాస్థలికి సమీపంలో గోవిందరాజు స్వామి ఆలయ రథం ఉండడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. మంటలు మరింత పెరిగితే రథానికి నిప్పంటుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో రథాన్ని అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు భారీగా మంటలు చెలరేగుతుండడంతో మాడ వీధుల్లో రాకపోకలు నిలిపేశారు. సమాచారం



అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలార్పుతున్నారు. కాగా ఈ ప్రమాదంలో ఇంకా మంటలు అదుపులోకి రానట్లు తెలుస్తోంది. మంటలార్పేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు మంటల్లో ఎవరైనా చిక్కుకున్నారా అని అధికారుల ఆరా తీస్తున్నారు. భారీగా ఎగిసిపడుతున్న మంటలతో స్థానికులు, శ్రీవారి భక్తులు ఆందోళన చెందుతున్నారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదంలో భారీగా వాహనాలు కాలిపోయినట్లు తెలుస్తోంది.

## ఆర్థికస్థితిపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

### సిఎం జగన్ వస్తే చర్చిస్తామన్న యనమల

అమరావతి,జూన్16 : రాష్ట్ర ఆర్థికస్థితిపై సీఎం జగన్ మోహన్ రెడ్డి బహిరంగ చర్చకు వస్తే.. తాము సిద్ధమని గతంలోనే చెప్పామని.. దానికి కట్టుబడి ఉన్నామని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితిపై అబద్దాలతో ఎంతోకాలం గడపలేరని అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి వెళ్లిపోవడం కాదని.. దమ్ముంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. టీడీపీ హయాంలో పెట్టుబడులు, పరిశ్రమల రాకతో ఆదాయం సమకూరితే, ప్రస్తుతం అప్పులపైనే ఆధారపడిన పరిస్థితి అన్నారు. నాడు విభజన సమస్యలు వెంటాడుతున్నప్పటికీ ఐదేళ్లలో చేసిన అప్పు రూ.1.86 లక్షల కోట్లు మాత్రమే అని.. నేడు జగన్ రెడ్డి నాలుగేళ్లలో చేసిన అప్పు రూ. 7 లక్షల కోట్లని చెప్పుకొచ్చారు. రోజూ ఆర్బీఐ ముందు అప్పుల కోసం మోకరిల్లి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారన్నారు. మద్యం అమ్మకాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్న దిక్కుమాలిన పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల ఆదాయం 200 రెట్లు పెరుగుతూ ఉంటే రాష్ట్ర ప్రజల ఆదాయం మాత్రం తరుగుతూ ఉందన్నారు. రాష్ట్రంలో సహజవనరులు లూటీ అవుతున్నాయని.. పరిశ్రమలు జగన్ రెడ్డి అనుచరులకు, ఆయన బంధువులు, కుటుంబ సభ్యులపరం అవుతున్నాయన్నారు. ఏ రాష్ట్రానికైన ఆర్థిక క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని.. కానీ, జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ అనే మాటకు అర్థం కూడా తెలియదని యనమల రామకృష్ణుడు వ్యాఖ్యలు చేశారు.

# సంపాదకీయం

శనివారం 17-06-2023

## రైతుల కన్నీటి కథలకు కరిగేదెవరు?!

అబ్ కీ బార్ కిసాన్ సర్కార్..నినాదాన్ని బాగా ప్రాచుర్యం చేయాలనుకుని...రైతు ప్రభుత్వం అని చెప్పి మరోమారు వారి మద్దతు పొందాలని తెలంగాణ సిఎం కెసిఆర్ పక్కా ప్రణాళికతో సాగుతున్నారు. రైతులు రాజ్యం ఏలాల్సిందే అన్న నినాదం ఇస్తున్నారు. ఇది వివిధ రూపాల్లో పాలకులు ఇస్తూనే ఉన్నారు. ఎపిల కావచ్చు..కేంద్రంలోని మోడీ కావచ్చు.. అందరూ రైతులను దైవంగా భావిస్తారు. కానీ చిన్న సమస్యలు కూడా పట్టించుకోరు. అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆగమయ్యారు. తెలంగాణలో ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన రైతులు కూడా ఆగమయ్యారు. ఇప్పుడు ట్రిపుల్ ఆర్ అంటే రీజినల్ రింగ్ రోడ్డు బుస కొడుతోంది. తమ భూములను ఇవ్వమని రైతులు మొండికేస్తున్నారు. అయినా వారిని లెక్కచేయకుండా లాగేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. యాదాద్రి జిల్లాలో గంధమల్ల ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతుల ఆక్రందనలు..రైతు జపం చేస్తున్న కెసిఆర్ చెవికెక్కడం లేదు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డుకు బూములు ఇవ్వబోమని తెగేసి చెబుతున్న రైతులకు కూడా లాఠీ రుచి చూపుతున్నారు. కొన్ని సందర్భాల్లో బేడీలు వేసి బొక్కలో తోస్తున్నారు. పోలవరం కోసం భూములు త్యాగం చేసిన గిరిజన రైతులదీ ఇదే పరిస్థితి. మొత్తంగా అబ్ కాబార్ కిసాన్ కో ..మారో అన్న రీతిలో దుర్మార్గపు పాలన సాగిస్తున్నారు. ధరణిలో భూములు తలకిందులవుతున్నా..ధరణిని ఏలుతున్న పాలకులు పట్టించుకోవడం లేదు. నిజానికి మంచి చేసివుంటే..మంచి జరిగి ఉంటే రైతులు రోడ్డెక్కుతారా అన్నది ఆలోచించాలి. వారిని జైళ్లలో పెట్టడం కాదు. బెదిరించడం కాదు...లాఠీలు ఝుళిపించడం కాదు... భిన్నంగా ఆలోచించాలి. సిఎం కెసిఆర్ అలా ఎందుకు స్పందడం లేదో చెప్పాలి. జాతీయ రాజకీయాలతో ప్రజలను ఉద్ధరిస్తాననని , దేశాన్ని బాగు చేస్తానని చెప్పడం కాదు..ఇక్కడి నుంచే అంటే తెలంగాణ నుంచే ఆ బాగు మొదలు పెట్టాలి. కూట్లో రాయి తీయలే నోడు.. ఏట్లో రాయి తీస్తాడా..అన్న సామెతలా మనం ఉండరాదు. మన నేపథ్యం వేరు. మన ఆకాంక్షలు వేరు. ప్రజలకు మేలు జరిగితే.. రైతులకు న్యాయం జరిగితే విపక్షాలు వేలు పెట్టడానికి కూడా అవకాశం రాదు... ప్రజలు కాని, రైతులు కానీ సందివ్వరు. ఈ విషయం కెసిఆర్‌కు తెలియంది కాదు. ప్రజలను ఊకదంపుడు ఉపన్యాసాలతో మభ్య పెట్టడం, మోసపుచ్చడం సులువు కావచ్చు.. కానీ దాని ఆగ్రహజ్వాల తరవాత దహించి వేస్తుందన్న భయం కూడా ఉండాలి.ప్రాజెక్టులే కావచ్చు.. పరిశ్రమలే కావచ్చు.. వాటికి ఇచ్చే భూముల కోసం రైతులు,ప్రజలు త్యాగాలు చేయాల్సిన సందర్భాల్లో వారు బికారులు అవుతున్నారు. భూములు ఇవ్వమని అన్నందుకు తన్నులు తినాల్సి వస్తోంది. సర్వం కోల్పోయి రోడ్డున పడాల్సిందే.. రీతిలో పాలకుల తీరు ఉంది. దేశంలో అప్పుడూ..ఇప్పుడూ..ఇదే జరుగుతోంది. భూసేకరణ అనగానే లాఠీలు విరగాల్సిందే! ప్రజల వీపులు పగలాల్సిందే.! బలవంతంగా భూములు గుంజుకోవాల్సందే.. రైతులను, ప్రజలను మోసం చేసి బలవంతం భూసేకరణ చేయాల్సిందే.. దేశం యావత్తూ ఇదే తంతు జరుగుతోంది. మూటాముల్లె సర్దుకుని ప్రభుత్వం వారిచ్చిన జాగాల్లో మళ్లీ గుడిసెలు వేసుకోవడం ..తమ మానాన తాము బతకడం అలవాటుచేసుకోవాల్సిందే. ప్రాజెక్టులు కట్టుకుని.. కంట్రాక్టర్లకు దోచిపెడుతున పాలకులు భూములిచ్చిన రైతుల త్యాగం మరువలేనిదని ఓ నిట్టూర్పు మాటతో తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. ప్రజలకోసం..ప్రజల ఆకాంక్షల మేరకు..ప్రజల బాగు కోసం ఏర్పడ్డ తెలంగాణలో కూడా ఇందుకు పరిస్థితి భిన్నంగా లేదు. ఎలుగెత్తి ఆందోళన చేస్తే మరింత కఠిన శిక్షలు వేస్తున్నారు. ఎక్కడైనా కాంట్రాక్టర్లకు మేలు జరిగిందే తప్ప త్యాగం చేసినరైతులకు, ఊళ్లు వదిలిన ప్రజలకు ఎక్కడా మేలు జరగడంలేదు. మాటలు మాత్రం తీయగా చెప్పి వారిని మోసపుచ్చి భూములు గుంజుకోవడమే జరిగింది. కెసిఆర్‌ను ప్రజలంతా బాగా నమ్మారు. దగాపడ్డ తెలంగాణలో కన్నా ఇప్పుడు తమ బతుకు బాగుపడు తాయని భావించారు. ప్రాజెక్టులు కడితే వారికి పరిహారంతో పాటు ఆవాసం మంచిగా ఇస్తారని భావించారు. భూములకు భూములు ఇవ్వకున్నా మరోచోట ఎకరానికి అర ఎకరమైనా కొనుక్కునే వీలు కలిగేలా పరిహారం ఇస్తారని భావించారు. భూముల ధరలు పెరిగాయని ఎక్కడికి వెళ్లినా చెబుతున్న కెసిఆర్ పెరిగిన ధరలకు అనుగుణంగా పరిహారం ఇవ్వడం లేదు. పాలనలో కెసిఆర్ కూడా మిగతా ప్రభువు లకన్నా తక్కువేమీ తినలేదని నిరూపించుకుంటున్నారు. మల్లన్న సాగర్ కావచ్చు..కొండపోచమ్మ కావచ్చు..గౌరవెల్లి కావచ్చు..గంధమల్ల కావచ్చు..ట్రిపుల్ ఆర్ కావచ్చు...భూములు ఇచ్చి,గ్రామాలను నీటిలో ముంపునకు వదులుకున్న ప్రజలు మాత్రం అష్టకష్టాలు పడుతున్నారు. తెలంగాణలో ఇంత దారుణంగా భూసేకరణ జరుగుతందని బహుశా ఎవరు కూడా ఊహించి ఉండరు. లక్షల కోట్లు అప్పు చేస్తున్న ప్రభుత్వం సామాన్య రైతులకు, ప్రజలకు ఇంత దగా చేస్తుందని ఎవరూ అనుకోలేదు. నిజానికి భూములు ఇచ్చిన రైతులకు, ముంపు గ్రామాల ప్రజలకు గౌరవ ప్రదమైన జీవితం గడిపేలా చేయాలి. కానీ మాటల్లో ఇవన్నీచేసి..లాఠీలతో దెబ్బలు కొట్టించి, బూటుకాళ్లతో తన్నులు తినిపించి..అంతా బాగుందని ప్రచారం చేసుకోవడం ఉద్యమ నేతగా చెప్పుకుంటున్న కెసిఆర్‌కు మంచిదా అన్నది ఆలోచించాలి. ప్రజల శాపనార్థాలు ఎప్పుడూ మంచిది కాదు. వారి వేదనాభరిత జీవితంలో నుంచి వచ్చే తిట్టు కావచ్చు.. ఏడుపులు కావచ్చు..ఎప్పుడో ఒకప్పుడు దహించక మానవు. నిజానికి పథకాల పేరుతో ఓట్ల వేటలో పడి పప్పు బెల్లాలకు పందేరం చేసే బదులు భూసేకరణలో సర్వం కోల్పోతున్న వారికే అగ్రతాంబూలం ఇవ్వాలి. వారికే ఓ రూపాయి ఎక్కువ ముట్ట చెప్పాలి. అలా కాకుండా చేయడం వల్లనే ఇవాళ ప్రాజెక్టుల్లో భూములను, ఇళ్లను కల్పోతున్నవారు కన్నీరు పెట్టుకుంటున్నారు. రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తెలంగాణలో భూమలు ధరలు పెరిగాయని, ఎక్కడా 30,35 లక్షలకు తక్కువ ఎకరం లేదని పదేపదే వల్లె వేస్తున్న కెసిఆర్ వీరికి ఆ మేరకు పరిహారం ఇచ్చారా అన్నది ఆలోచించాలి. వారని హృదయవేదన వినాలని ఏనాడైనా కనీసం ఆలోచించి ఉంటే వారికి ఈ కష్టాలు వచ్చేవి కావు. తానూ ఓ సామాన్యుడిగానే ఇవాళ తెలంగాణ సిఎంగా ఎదిగానని ఆలోచించి ఉంటే వారికి కష్టాలు, కన్నీళు , లాఠీల దెబ్బలు తినాల్సి వచ్చేది కాదు. కోర్టుల చుట్టూ పరిహారం కోసం తిరగాల్సి వచ్చేది కాదు. జైళ్లకు వెళ్లాల్సి వచ్చేది కాదు. భూములు కోల్పోయి దిక్కులేని వారుగా తయారైన ఒక్కో రైతును కదిలిస్తే..వారి గోడు వినే ఓపికే ఉంటే కన్నీటి కథలు పుస్తకాలుగా రాయొచ్చు. రైతులను ఆదుకుంటే వచ్చే సంతృప్తి మాటల్లో చెప్పలేం.

# బాసర ట్రిపుల్ ఐటిలో అంతుచిక్కని సమస్యలు

**గతేడాది సమస్యల కోసం విద్యార్థుల ఆందోళన**
**ఇప్పుడేమో కలకలం రేపుతున్న వరుస ఆత్మహత్యలు**
**ఆందోళనలపై పట్టింపులేని ఐకెఆర్**

నిర్మల్,జూన్16: బాసర ట్రిపుల్ ఐటి సంస్థలో సమస్యలు ఇప్పుడే కొత్తేమీ కాదు. గతంలోనూ విద్యార్థులు ఆందోళన చేసిన సందర్భాలు ఉన్నాయి. బాసరలో ఐఐటి ఏర్పాటు బదులు ట్రిపుల్ ఐటి ఏర్పాటు చేసినా అక్కడ పూర్తిస్థాయి సౌకర్యాలు మాత్రం కల్పించలేదు. ఈ విషయంలో స్థానిక మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కూడా ఏనాడూ చొరవ చూపలేదు. ఆయన ఇప్పటికే సమస్యను తెలుసుకుని ఉంటే తాజా పరిణామాలు జరిగి ఉండేవి కావు. ఇకపోతే సమస్యలను పరిష్కరించాలంటూ నిర్మల్ బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు గతేడాది అనేక ఆందోళనలు నిర్వహించారు. తదుపరి మంత్రికెటిఆర్ వెళ్లి వారితో చర్చించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు జీవిత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాల్సిన వారు ఆందోళనలతో సమయం వృథా చేసుకోవాల్సి వస్తోంది. గత ఏడాది ఇదే జూన్ నెలలో విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున ఆందోళన చేశారు. వారం రోజుల పాటు పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిరసనల్లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా రాహుల్‌గాంధీ వంటి దేశ ప్రముఖులను తమ ఆందోళనతో ఆకర్షించారు. మూడు నెలల పాటు యూనివర్సిటీలో పలుదఫాలుగా విద్యార్థులు ఆందోళన లతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాత వచ్చిన అధి కారులు యూనివర్సిటీ నియమ నిబంధనలు అంటూ కఠినంగా అమలు చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బందికి తోడు 15 మంది రిటైర్డు ఆర్మీ అధి కారులను నియమించుకొని పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. విద్యార్థులు తరగతి గదిలో లేదంటే భోజనశాలకు లేదంటే హాస్టల్ గదుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. నలుగురు కలిసి మాట్లాడిన విచారణ ఎదుర్కొవాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు విద్యార్థు లు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఫోన్‌లు తీసుకొని తనిఖీ లు కూడా చేపడుతున్నారు. చిన్న తప్పిదాలకు కూడా సంజాయిషీ లెటర్ రాయించు కుంటూ ఆందోళనకు గురిచేస్తున్నారు. ఇందుకు ఉదా హరణనే వేసవి సెలవులకు హాస్టల్‌గదుల్లో సామాగ్రి ఉంచి వెళితే తిరిగి తీసుకోవడానికి సంజాయిషీ లెటర్‌లు రాయించుకునే వారు అధికారులు తిరిగి ఇవ్వలేదు. గత ఏడాది విద్యార్థులు ఆందోళన చేసినందుకో ఏమో గాని క్రమశిక్షణ చర్యలంటూ వారిపై కఠినంగా వ్యవహరిస్తు న్నారు. ఇలాంటి పరిస్థితులు విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎంతో పోటీ మధ్య ఎన్నో ఆశలతో ప్రవేశం పొందిన విద్యార్థులు. అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు. తాజాగా రెండు రోజుల వ్యవధిలో దీపిక, లిఖిత అనే విద్యార్థినులు మృతి చెందడం కలకలరేపుతోంది.

రాష్ట్రంలో ఉన్న ఏకైక ఈ యూనివర్సిటీలో లోపాలే విద్యార్థులకు శాపాలుగా మారుతు న్నాయి. 9 వేల మంది విద్యార్థులున్న ఈ క్యాంపస్‌లో వసతుల లేమితో పాటు ఇతర పరిపాలనా లోపాలు, సమస్యలు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. 9వేల మంది విద్యార్థులుండే రెసిడెన్షియల్ క్యాంపస్‌లో హాస్టల్ భవనాల గేట్ల వద్ద సెక్యూరిటీ గార్డుల ను నియమించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. బుధవారం రాత్రి మొదటి సంవత్సరం విద్యార్థి లిఖిత హాస్టల్ భవనం నాల్గవ అంతస్థు నుంచి పడి ఆత్మహత్య చేసుకున్నట్లు మొదట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత అధికారులు ఇది ఆత్మహత్య కాదని, ప్రమాదవశాత్తు జరిగిందని వివరించడం సందేహాలకు కారణమైంది. విద్యార్థిని పరీక్షల కోసం యూట్యూబ్‌లో పాఠాలు వింటుండగా కుక్కలు తరిమాయని.. దీంతో ఆమె నాల్గవ అంతస్థు పైకెక్కి జారి పడిందని, ఇది కేవలం ప్రమాదవశాత్తు మాత్రమే జరిగిందంటూ సెలవిచ్చారు. ఈ ఉదంతంపై భిన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి. అధికారుల ఒత్తిడి మేరకే విద్యార్థిని కుటుంబ సభ్యులు ఈ సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందంటూ చెబుతున్నారని పలు రాజకీయ పార్టీలు,విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. 8 నెలల క్రిందట బానుప్రసాద్ అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటే దుర్వాసన వచ్చే వరకు ఎవరూ కనిపెట్టలేదంటే హాస్టళ్లలో ఎలాంటి పరిస్థితి నెలకొందో అర్థమవుతుంది.9 వేల మంది విద్యార్థులకు రెగ్యులర్ అధ్యాపకులతో పాటు కాంట్రాక్టు, గెస్ట్‌ఫ్యాకల్టీ కలిపి సుమారు 250 మంది మాత్రమే అధ్యాపకులు ఉన్నారు. మరో 200ల అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తొమ్మిదేళ్ల నుంచి భర్తీకి నోచుకోవడం లేదు. ఉన్న సిబ్బందిపై పనిభారం పెరిగింది. బోధనతో పాటు అదనపు బాధ్యతలు అప్పజెబుతున్నారు. దీంతో ఆదరా బాదరగా సిలబస్ పూర్తి చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుంది. చదువులో వెనుక బడుతున్నామనే కారణాలతో కొంత మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. తాజాగా దీపిక అనే విద్యార్థి మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడి మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడింది. సాధారణంగా మెడికల్ ఆత్యవసరం ఏర్పడితే ఎవరైనా దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తీసుకెళతారో. కాని బాసర ట్రిపుల్ ఐటీ అధికారుల తీరే వేరు. ఆత్మహత్య యత్నాలు, ప్రమాదాలు చోటుచేసుకుంటే కొన ఊపిరితో ఉన్న విద్యార్థులను 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న నిజామాబాద్‌కు కాకుండా 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న నిర్మల్‌కు తీసుకెళుతున్నారు. సరైన సమయానికి వైద్యచికిత్స అందక విద్యార్థులు మధ్యలోనే ప్రాణాలు వదులుతున్నారు. పొరుగున ఉన్న నిజామాబాద్‌లో పెద్ద మెడికల్ కాలేజ్ ఉన్నప్పటికి అధికారులు వినియోగించుకోలేక పోతున్నారు. గత ఏడాది నుంచి ఇలా ముగ్గురు విద్యార్థులు సరైన సమయానికి వైద్య సేవలు అందక నిర్మల్‌కు తీసుకెళుతూ మార్గమధ్యలో ప్రాణాలు వదిలారు. విద్యార్థులు మృతి చెందితే ఎప్పుడు లేని విధంగా ఈ సారి యూనివర్సిటీ అధి కారులు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తుంది. ట్రిపుల్ ఐటీలో అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అయితే ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విద్యార్థుల ఆందోళన చేస్తున్నారు. బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు గత ఏడాది కెటిఆర్ ప్రకటించారు. అయినా ఎందుకనో సమస్యలు తీరడం లేదు.

# కాశ్మీర్‌లో ఐదురుగు ఉగ్రవాదుల హతం

**చొరబాట్లను నిరోధించే క్రమంలో ఎన్‌కౌంటర్**

శ్రీనగర్,జూన్16: ఉత్తర కశ్మీరు సరిహద్దు జిల్లా కుప్వారాలో శుక్రవారం భద్రతా దళాలు జరిపిన ఎదురుకాల్పులలో ఐదుగురు విదేశీ ఉగ్రవాదులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. కుప్వారాలోని జుమాగండ్ ప్రాంతంలో సైన్యం, పోలీసులు సంయుక్తంగా జరిపిన ఎదురుకాల్పులలో ఉగ్రవాదులు మరణించారని కశ్మీరు అదనపు పోలీసు అదనపు డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్ తెలిపారు. మరణించిన ఆ ఐదుగురు విదేశీ ఉగ్రవాదులను ఇంకా గుర్తించవలసి ఉందని ఆయన చెప్పారు.ఉగ్రవాదుల కదలికలపై పక్కా సమాచారం అందడంతో సైన్యం, పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు చెప్పారు. కశ్మీరులో ఒకే ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు మరణించడం ఈ ఏడాదిలో ఇదే మొదటిసారి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది భద్రతాదళాల కాల్పుల్లో ఉగ్రవాదులు హతమైన సంఘటనలు చాలా తగ్గిపోయాయి. స్థానికంగా చేరికలు తగ్గిపోవడంతో కశ్మీరు లోయలో క్రియాశీల ఉగ్రవాదుల సంఖ్య రెండంకలకే పరిమితమైనట్లు పోలీసులు చెబుతున్నారు.అయితే దేశంలోకి అక్రమ చొరబాట్ల నిరోధక చర్యల్లో భద్రతా దళాలు ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు జమ్మూ-కశ్మీరు పోలీసులు శుక్రవారం తెలిపారు. నియంత్రణ రేఖ వెంబడి కుప్వారా జిల్లాలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో వీరు మరణించినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను సైన్యం, పోలీసులు సంయుక్తంగా గురువారం రాత్రి ప్రారంభించినట్లు చెప్పారు. కశ్మీరు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఉగ్రవాదులు అక్రమంగా మన దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్నట్లు నిర్దిష్ట సమాచారం అందడంతో సైన్యం, పోలీసులు సంయుక్తంగా కౌంటర్ ఇన్‌ఫిల్ట్రేషన్ ఆపరేషన్‌ను గురువారం రాత్రి ప్రారంభించినట్లు తెలిపారు. ఉత్తర కశ్మీరులోని కుప్వారా జిల్లా, నియంత్రణ రేఖ వెంబడి జుమగుండ్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగిందన్నారు. ఈ ఎన్‌కౌంటర్లో ఐదుగురు ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారని, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇటీవల అనేక చొరబాటు యత్నాలను భగ్నం చేసినట్లు తెలిపారు. పూంఛ్ సెక్టర్లో గురువారం అక్రమ చొరబాటు యత్నాలను సైన్యం భగ్నం చేసింది. ఉగ్రవాదుల నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకుంది. ఫిబ్రవరి నుంచి 10 భారీ చొరబాటు యత్నాలను భగ్నం చేసినట్లు అధికారులు తెలిపారు. దీనినిబట్టి పాకిస్థాన్ మన దేశంలోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఎంత తీవ్రంగా ప్రయత్నిస్తోందో అర్థమవుతోందని చెప్పారు.

# తెలంగాణ బిజెపిలో లుకలుకలు

**ఎవరికి వారే యమునా తీరే**
**కేంద్రం గొప్పలు చెబుతూ కాలక్షేపం**

హైదరాబాద్,జూన్16:కర్నాటక ఫలితాలతో కుదేలయిన బిజెపిలో ఇప్పుడు మెల్లగా లుకలుకలు కలవరపెడుతున్నాయి. ఎవరు ఉంటారో..ఎవరు బయటకు పోతారో అన్నది తెలియడం లేదు. అలాగే పదవులపైనా పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇదే సందర్భంలో బండి పగ్గాలు ఉంటాయో ఊడుతాయో తెలియదన్న పరిస్థితి నెలకొంది. తెలంగాణ బీజేపీలో ప్రస్తుతం నెలకొన్న ఇబ్బందులు, ఈ గందరగోళ పరిస్థితులను చక్కదిద్దేందుకు హైకమాండ్ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేధాలను సమసిపోయేలా చేయడం, అసంతృప్తులను శాంతింప చేయడానికి యత్నిస్తూనే ఉంది. ఇవన్నీ మరచి పోయేలా వారంతా కలసికట్టుగా ప్రచారంలోకి దూకేలా సభలు నిర్వహిస్తోంది. అయితే ప్రజల్లో ఉన్న అసంతృప్తిని మాత్రం చల్లార్చడం లేదు. వివిధ సమస్యలపై నిలదీస్తున్న ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో నేతలు ఉన్నారు. మరోవైపు భారీ బహిరంగ సభలు, ర్యాలీలను నిర్వహించి హైప్ క్రియేట్ చేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే అమిత్ షా ఖమ్మం పర్యటన ఖరారయినా బిపరోయ్ తుఫాన్ దెబ్బతీసింది. వరుసగా కేంద్ర మంత్రులు, జాతీయస్థాయి నేతలు తెలంగాణలో పర్యటిస్తున్నా పెద్దగా ప్రబావం కానరావడం లేదు. ఖమ్మంలో బీజేపీకి అంత బలం లేదు కాబట్టి అక్కడ జనసమీకరణ చేసి సత్తా చాటాలని భావించారు. రాష్ట్ర అధ్యక్ష పదవి మార్పు, ఈటలకు కీలక పదవి, బండికి కేంద్ర మంత్రి పదవి..వంటి ఊహాగానాలు కూడా జోరందుకున్నారు. పార్టీలో విబేధాలు, నేతల రహస్య సమావేశాలు, అసంతృప్తితో రగిలిపోతున్న నేతలు ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ బీజేపీలో అనేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ఇప్పటి వరకూ ఈ విషయాలపై అగ్రనేతలు ఒక్కరూ స్పందించి క్లారిటీ ఇవ్వలేదు. దీంతో రోజురోజుకూ కార్యకర్తలు, నేతల్లో గందరగోళమే తప్ప సమాధానాలు దొరకట్లేదు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే బీజేపీలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్దేందుకు సీనియర్లు ఎవరూ లేరు. కేంద్రం గొప్పలు చెబుతూ ఎంతకాలం ప్రజలను మభ్య పెట్టగలమని కొందరు నేతలు పెదవి విరుస్తున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఢీకొనాలంటే ఇది చాలదన్న రీతిలో ఉన్నారు. దీనికి ఎలాంటి పరిష్కారం చూపుతారో చూడాలి.

# లవర్ తో కలిసి భర్త హత్య

లక్నో, జూన్ 16, (న్యూన్ వల్స్)యూపీలో దారుణ హత్య జరిగింది. ప్రియుడితో కలిసి ఓ మహిళ భర్తను కిరాతకంగా చంపేసింది. ఆ తరవతా ఆ డెడ్‌బాడీని సెప్టిక్ ట్యాంక్‌లో పడేసింది. మండల్ గ్రామంలో ఈ హత్య జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే ఆ మహిళను, ఆమె ప్రియుడిని అరెస్ట్ చేశారు. జూన్ 6వ తేదీ నుంచి సాగర్ (మృతుడు) కనిపించకుండా పోయాడు. మిస్ అయ్యాడుకున్న వ్యక్తి సెప్టిక్ ట్యాంక్‌లో శవంలా కనిపించాడు. వెంటనే భార్యను విచారించడం మొదలు పెట్టారు పోలీసులు. నిందితురులా అశియా నేరాన్ని అంగీకరించింది. లవర్‌తో కలిసి భర్తను హత్య చేసి సెప్టిక్ ట్యాంక్‌లో పడేసినట్టు వివరించింది. వివాహేతర సంబంధం గురించి తన భర్తకు తెలిసిపోయిందని, అందుకే ఇద్దరం కలిసి చంపేశామని చెప్పింది. ఈ స్టేట్‌మెంట్‌ని రిజిస్టర్ చేసుకున్న పోలీసులు నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. జూన్ 6వ తేదీన హత్య చేసి...నిర్మాణంలో ఉన్న ఓ ఇంట్లోని సెప్టిక్ ట్యాంక్‌లో బాడీని పడేశారు. ఈ హత్య చేసిన తరవాత కూడా అదే ఇంట్లో ఉంది ఆ మహిళ. జూన్ 9వ తేదీన పోలీసులు ఆ శవాన్ని గుర్తించి బయటకు తీశారు. సాగర్ మిస్ అయ్యాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా...ఇదంతా బయట పడింది. ఢిల్లీలోని ఫరియాబాద్‌లో దారుణ హత్య జరిగింది. ఓ వ్యక్తి మహిళను ఓయో హోటల్‌లోనే హత్య చేశాడు. తనతో కాకుండా మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటోందన్న కక్షతో హోటల్ రూమ్‌లో హతమార్చాడు 24 ఏళ్ల యువకుడు. ఢిల్లీలోని ఓ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న ఆకాశ్...ఓ మహిళతో దాదాపు 8 ఏళ్లుగా సన్నిహితంగా ఉంటున్నాడు. అయితే..ఈ మధ్య తన ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వేరే వ్యక్తికి దగ్గరవుతుందన్న అనుమానంతో హోటల్‌కి పిలిచి హత్య చేశాడని పోలీసులు వెల్లడించారు. ఫరియాబాద్‌లోని ఔఊఖఅ చౌక్ వద్ద ఓయో హోటల్‌కి రావాలని ఆ మహిళకు చెప్పాడు. రూమ్‌లోనే ఇద్దరికీ వాగ్వాదం జరిగింది. ఆవేశంతో ఊగిపోయిన ఆకాష్.. తాడుతో ఉరి బిగించి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోటల్‌లో ఉన్న నిందితుడుని అరెస్ట్ చేశారు. మహిళ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. మహిళను చంపేందు కు వినియోగించిన తాడునీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మర్డర్ కేస్ నమోదు చేసి... రిమాండ్‌లోకి తీసుకున్నారు. కేసుని విచారించిన తరవాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ముంబయిలో అత్యంత దారుణమైన సంఘటన జరిగింది. ఓ మహిళను ముక్కలు ముక్కలుగా నరికాడు ఓ వ్యక్తి. వీళ్లిద్దరూ చాన్నాళుగా సహజీవనం చేస్తున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం... డెడ్‌బాడీని ముక్కలు చేయడమే కాదు. వాటిలో కొన్ని భాగాల్ని కుక్కర్‌లో వేసి ఉడికించాడు. మరి కొన్ని అవయవాలను మిక్సీలో వేసి గ్రైండ్ చేశాడు. తలుచుకుంటేనే ఒళ్లు వణికిపోయేంత పాశవికంగా ప్రవర్తించాడు. ఇంటిని సీజ్ చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**స్వామిని దర్శించుకున్న శర్వానంద్ దంపతులు**

తిరుమల,జూన్16: తిరుమలలో భక్తుల రద్దీ మరింత పెరిగింది. వీకెండ్ కావడంతో తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. నేడు (శుక్రవారం) క్యూ కాంప్లెక్స్ లోని కంపార్టుమెంట్లన్నీ క్యూలైన్లు వెలుపలికి వచ్చాయి. శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్ లేని భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. గురువారం 70,896 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం 4.07 కోట్ల రూపాయలు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. స్వామివారికి 37,546 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారి అభిషేక సేవలో పాల్గొని స్వామి వారిని హీరో శర్వానంద్ దంపతులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఏపీ హైకోర్టు సీజే ఏ.వి శేష సాయి, ఏపీ హైకోర్టు జడ్జి రవినాథ్ తిలహరి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

# మనిషికిచ్చిన గొప్పవరం జ్ఞాపకశక్తి!

తిరుమల,జూన్16 : గారడివాడు తాడుపై కర్ర పట్టుకుని నేర్పరితనం కనబరుస్తూ నడుస్తుంటే ఆశ్చర్యపోతాం. పిన్నవారైన బాలకులు వామనుడిలా వేదాధ్యయనం చేస్తుంటే వారి జ్ఞాపకశక్తికి ముచ్చటపడి ఆనందిస్తాం. గాయకులు, నృత్య కళాకారులు అద్భుతమైన గాన, నృత్యరీతులు ప్రదర్శిస్తుంటే హర్షధ్వానాలు ప్రకటిస్తాం. శిల్పి కమనీయంగా చెక్కిన శిల్పకళా మూర్తులను చూసి సంతోషాన్ని వెలిబుచ్చుతాం. సభలో పృచ్ఛకులు తామర తంపరగా కురిపించే ప్రశ్నలకు అలవోకగా అందరూ మెచ్చుకునేలా అవధాని సమాధానాలిస్తుంటే 'ఔరా!' అని ముక్కున వేలేసుకుని ప్రశంసిస్తాం.ఇవన్నీ ఎలా సంభవించాయని ఆలోచిస్తే- నిరంతర సాధన, అపూర్వమైన అభ్యాసం, అంతులేని ప్రయత్నం మన కళ్లముందు కనిపిస్తాయి.

## ఆత్రేయపురం పూత రేకులకు అంతర్జాతీయ భౌగోళిక గుర్తింపు

విశాఖపట్టణం, జూన్ 16, ఆత్రేయ పురం పూత రేకులకు అంతర్జాతీయ భౌగోళిక గుర్తింపు లభించింది. ఆత్రేయపురంలో తయారయ్యే పూతరేకులను జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రీలో నమోదు చేశారు.ఆత్రేయపురం పూతరేకులకు భౌగోళిక గుర్తింపు లభించింది. నోరూరించే వంటకానికి ఆత్రేయ పురం గ్రామం ఎప్పటి నుంచో ప్రసిద్ది చెందింది. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రీలో ఆత్రేయపురం పూతరేకులు నమోదయ్యాయి.భౌగోళిక గుర్తింపు కోసం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురానికి చెందిన సర్ ఆర్థర్ కాటన్ పూతరేకుల సహకార సంఘం దరఖాస్తు చేసింది. దీనికి స్పందించిన కేంద్ర విభాగం ఫిబ్రవరి 13న విడుదల చేసిన జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ (జీఐ) జర్నల్‌లో ఆత్రేయ పురం పూతరేకుల గుర్తింపుపై ప్రకటన ఇచ్చింది.అభ్యంతరాల స్వీకరణకు ఇచ్చిన గడువు ఈనెల 13వ తేదీ అర్థరాత్రితో ముగిసింది. ఇప్పటి వరకు ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో భౌగోళిక గుర్తింపు వచ్చినట్లయిందని సర్ ఆర్థర్ కాటన్ పూతరేకుల సహకార సంఘం వివరించింది. ఆత్రేయపురం పూతరేకులకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించినట్లయింది.రుచికరమైన తీపి వంటకం ఈ ప్రాంతం నుంచి ఇతరదేశాలకు కూడా ఎగుమతి అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నోరూరించి వంటకానికి పెద్ద సంఖ్యలోనే అభిమానులు ఉన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో విరివిగా వినియోగించే ఆత్రేయపురం పూతరేకులకు జాతీయ స్థాయిలో జిఐ గుర్తింపు రావడం గర్వించాల్సిన విషయమేనని తయారీదారులు చెబుతున్నారు.

## పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైల్లో దారుణం

అనంతపురం ప్రయాణికుడ్ని రన్నింగ్ రైల్లో నుంచి తోసేసిన ఘటన కలకలంరేపింది. అనంతపురం జిల్లా గుత్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు దుండగులు ప్రయాణికుల్ని బయటకు తోసేశారు. రైల్లో సీటు కోసం గొడవపడిన వారికి నచ్చచెప్పినందుకు రైల్లో నుంచి రమేష్ కుమార్ అనే ప్రయాణికుడిని ఇద్దరు వ్యక్తులు తోసేశారు. ప్రయాణికుడు రమేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్ కుమార్ది అన్నమయ్య జిల్లా పీటీఎం మండలం కుమ్మవారి పల్లె. స్వయంగా బాధితుడే 108కు సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. అతడికి డాక్టర్లు ట్రీట్మెంట్ అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రైల్లో చైన్ లాగి మరీ చోరీమరోవైపు రైల్లో చోరీ ఘటన కలకలంరేపింది. రన్నింగ్ రైల్లో చైన్ లాగి నిద్రిస్తున్న మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లారు. చెన్నై నుంచి షిర్డీకి వెళు_న్న షిర్డీసాయి ఎక్స్‌ప్రెస్ రైలు తెల్లవారుజామున 2:30 గంటలకు ఇస్వీ-కుప్పగల్లు రైల్వే స్టేషన్ మధ్య రైలులో చైను లాగడంతో ఆగింది. ఎస్1, ఎస్9 స్లీపర్ బోగీల దగ్గరకు వచ్చిన దొంగలు కిటికీల పక్కన నిద్రిస్తున్న మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లారు. దొంగల్ని కొందరు మహిళలు ప్రతిఘటించగా నిద్రిస్తున్న ముగ్గురు మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లారు.

# ముందస్తు... అడుగులు

విజయవాడ, జూన్ 16, తెలంగాణతో పాటు ముందస్తు ఎన్నికలు ఏపీకి కూడా జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. దానికి తగ్గట్లుగానే సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ .. డిసెంబర్ మొదటి వారంలో పోలింగ్ ఉండే అవకాశం ఉంది. ఏపీ కూడా కలిస్తే ఆరో రాష్ట్రం అవుతుంది. లేకపోతే పార్లమెంట్ ఎన్నికలతో పాటు మార్చిల మార్చిలో ఎన్నికలు జరుగుతాయి. సీఎం జగన్ పార్లమెంట్ తో పాటు ఎన్నికలు జరగితే తన పథకాల అజెండాగా ఓట్లు అడగలేమని.. అప్పుటు టాపిక్ మారిపోతుందన్న ఉద్దేశంలో ఉన్నారని చెబుతున్నారు. అందుకే అసెంబ్లీకి ప్రత్యేకంగా ఎన్నికలు జరగాలని.. అందు కోసం ఐదారు నెలల ముందు అయినా పర్వాలేదనుకుంటున్నారని చెబుతున్నారు. సీఎం జగన్ తాను మంచి చేస్తేనే ఓట్లు వేయమని ప్రజల్ని అడుగుతున్నారు. ఐదేళ్లలో ప్రతీ ఇంటికి లబ్ది చేకూర్చానని చెబుతున్నారు. కొత్తగా ప్రకటించే పథకాలు ఏమీ ఉండవని.. మేనిఫెస్టోలో ఏమైనా కొత్తగా చెబుతారేమో తెలియదు కానీ..ఎన్నికలకు ముందు ఎలాంటి జనాకర్షక పథకాలు ఉండవని ఇప్పటికే ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. కానీ ప్రస్తుతం అమలవుతున్న పథకాలు తమకు అందడం లేదని ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించారు. జగనన్న సురక్షా ద్వారా కొత్తగా పథకాల లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. రాలేదనుకున్న వారికి ఇస్తారు. ఇలా అసంతృప్తిని పూర్తిగా తగ్గించుకునే ప్రణాళికలన్నీ.. సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు పెద్దగా లేవు. ఆర్థిక లోటు భర్తీ కింద రూ. పది వేల కోట్లకుపైగానే కేంద్రం ఇచ్చింది. రూ. 30వేల కోట్లకుపైగా రుణ పరిమితి లభించింది. ఇప్పటి వరకూ రూ. ఇరవై వేల కోట్ల వరకూ రుణాలు తీసుకున్నారు.ఈ రుణాలతో కీలకమైన రైతు భరోసా పథకానికి బటన్ నొక్కారు. నెలాఖరులో అమ్మఒడికి కూడా బటన్ నొక్కుతారు. ఆ తర్వాత పథకాలకు వేల కోట్లు అవసరం లేదు. అందుకే.. వీలైనంత వరకూ పార్టీ క్యాడర్ పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేసి.. ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నారు. ఇప్పుడు తీసుకుంటున్న విధంగానే తీసుకుంటే

అప్పుల పరిమితి ముగి?పోతే ఆ తర్వాత నిధుల కోసం వెదుక్కోవాల్సి వస్తుంది. వచ్చే మార్చి నాటికి అవి చాలా ఎక్కువ అవుతాయి. ఆ సమయంలో ఎన్నికలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందనేది వైఎస్ఆర్సీపీ వ్యూహకర్తల అంచనాగా చెబుతున్నారు. ఇప్పటికే ఉద్యోగులకు వారికి ఇవ్వాల్సిన హామీలను ఇచ్చి చల్ల బరిచారు. వారు సంతృప్తి చెందారా లేదా అన్న సంగతి పక్కన పెడితే... ఉద్యోగ సంఘాల నేతలు మత్రం జగన్‌ను పొగిడారు. వారికి ఇచ్చిన హామీలను అరవై రోజుల్లో అమలు చేస్తామన్నారు. అంటే.. ముందస్తు కోసం అసెంబ్లీని రద్దు చేసే సమయం అని కొంత మంది విశ్లేషిస్తున్నారు. తమపై ఏ వర్గానికి ఇక అసంతృప్తి ఉందో చూసి..ఆయా వర్గాలను సంతృప్తి పరిచే ప్రయత్నాలు ఇప్పటికే చేస్తున్నారని అంటున్నారు. ఈ లెక్క ప్రకారం చూసినా సీఎం జగన్ ముందస్తు కోసమేనని భావిస్తున్నారు.

# మారిన జనసేనాని స్వరం

కాకినాడ, జూన్ 16 ,పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఆసక్తికరంగానే ప్రారంభమైంది. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా పవన్ ప్రసంగంలో ఆశావహ దృక్పథం కనిపించింది. గతంలో రణస్థలం, మచిలీపట్నం సభల్లో వైకాపాను ఓడించడమే తన లక్ష్యమని ప్రకటించారు. దీనికోసం ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటామని చెప్పారు. తనకు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేదని చాలాసార్లు ప్రకటించారు. బుధవారం కత్తిపూడిలో జరిగిన బహిరంగ సభలో పొత్తుల గురించి జనసేనాని నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. పైపెచ్చు ఇన్నాళ్లూ భాగస్వామిగా చెప్పుకున్న బీజేపీపై విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి ఇటీవల విడుదల చేసిన నిధుల వెనుక వైకాపా, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందేమోననే సందేహాన్ని పవన్ వ్యక్తం చేశారు. అన్నీ కలిసొస్తే తాను ముఖ్యమంత్రి కావచ్చని అభిమానుల కేరింతల మధ్య ప్రకటించారు. పనిలో పనిగా షణ్ముఖ వ్యూహం అంటూ తన మ్యానిఫెస్టోని కూడా ప్రకటించారు. మహానాడు సందర్భంగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు పలు హామీలు గుప్పించారు. కత్తిపూడి సభలో జనసేనాని కూడా ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి వస్తే రెండు పార్టీల మ్యానిఫెస్టోలు అమలు చేయాలి. జగన్ ప్రతీసారి చంద్రబాబు విశ్వసనీయతను ప్రశ్నిస్తుంటారు. హామీల అమలులో ఏ మాత్రం తడబడినా జగన్‌కు అతిపెద్ద అస్త్రం అందించినట్లవుతుంది. ప్రత్యర్థి బలహీనతతో ఆడుకోవడం, దానిని ప్రజల మెదళ్లలోకి ఎక్కించడం జగన్ పెద్ద బలం. వైసీపీ ఎంపీ 'నేను విడిగా వస్తానో, కలిసి వస్తానో ఇంకా డిసైడ్ చేయలే. తర్వాత చెప్తా' అని కత్తిపూడి సభలో పవన్ పేర్కొన్నారు. 'అసెంబ్లీలో అడుగుపెట్టి తీరుతా' అన్నారు. అంటే ఆయన లక్ష్యం అసెంబ్లీలో అడుగు పెట్టడమా? స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమా? విడిగా పోటీ చేసి ఓ నలభై, యాభై సీట్లు తెచ్చుకుని, తానే స్వయంగా ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నారా? లేదా కింగ్ మేకర్‌గా అవతరించాలనుకుంటున్నారా? లేదంటే ప్రత్యర్థులు ఆరోపిస్తున్నట్లు ఇది చంద్రబాబు స్క్రిప్ట్‌లో భాగమా? లోకేష్ పాదయాత్ర రాయలసీమను దాటేవరకూ పవన్ వారాహిని బయటకు తీయలేదని ఆరోపిస్తున్నారు ఇదంతా తెదేపా వ్యూహమని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు.. ప్రాంతాల వారీగా, కులాల వారీగా ఓట్లను సమీకృతం చేయడమే తెలుగుదేశం లక్ష్యమని తేల్చి చెబుతున్నారు.. కేఏ పాల్ ఈ ఆరోపణలకు తగ్గట్లుగానే పవన్ కత్తిపూడి సభలో కాపుల గురించి ప్రస్తావించారు. 'కాపులను బీసీల్లో చేర్చలేమని చెప్పిన ముఖ్యమంత్రి మనకు అవసరమా' అంటూ ప్రశ్నించారు. అన్ని పదవులూ ఒకే సామాజిక వర్గానికి కట్టబెడుతున్నారని పరోక్షంగా రెడ్లను విమర్శించారు. లోకేష్ రాయలసీమలో రెడ్లను ప్రసన్నం చేసుకోడానికి తంటాలు పడుతుంటే, పవన్ ఆ సామాజిక వర్గానికి వ్యతిరేకంగా మాట్లాడటం విశేషం. మొత్తమ్మీద పవన్ వారాహి యాత్ర ఎన్నో ప్రశ్నలను సంధిస్తోంది, ఎన్నో చిక్కుముడులు వేస్తోంది. వీటన్నింటికీ సమాధానం ఎన్నికలే చెబుతాయి.

# కిడ్నాప్ కథ వెనుక...

విశాఖపట్టణం, జూన్ 16, విశాఖలో వైసీపీ ఎంపీ భార్యాపిల్లల కిడ్నాప్ కలకలం రేపింది. ప్రముఖ ఆడిటర్, మాజీ స్మార్ట్ సిటి చైర్మన్ జీవీతో పాటు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు చందు, భార్య జ్యోతి కిడ్నాప్ అయ్యారు. ఈ విషయం క్షణాల్లో మీడియాలో వైరల్ అయ్యింది. రంగంలోకి దిగిన పోలీసులు క్షణాల్లో ఎంపీ భార్య, కుమారుడు, ఆడిటర్ ఆచూకీని కనుగొన్నారు. కిడ్నాపైన ముగ్గురూ క్షేమంగా ఉన్నారని ఎంపీ తెలిపారు. విశాఖ-ఏలూరు రోడ్డులో ఎంపీ భార్య, కుమారుడి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు.కిడ్నాపర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కిడ్నాప్‌నకు ముగ్గురు వ్యక్తులు పాల్పడినట్టు పోలీసులు చెబుతున్నారు. ఈ ముగ్గురిలో రౌడీషీటర్ హేమంత్ కీలకంగా వ్యవహరించినట్టు తెలిపారు. హేమంత్‌పై గతంలో పలు కిడ్నాప్ కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ వీజారెడ్డిని హత్య చేసిన కేసులో హేమంత్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. కిడ్నాప్ అనంతరం రూ.50 కోట్లు డిమాండ్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఎంవీవీ విషయం తెలియగానే హుటాహుటిన వైజాగ్‌కు బయలుదేరారు.ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే కిడ్నాపర్లలో ఒకరైన హేమంత్ కు నేర చిట్టా ఉంది. రియల్టర్ ను కిడ్నాప్ చేసిన కేసులో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో హేమంత్ అరెస్ట్ చేశారు. వైసీపీ ఎంపీ, భార్య కిడ్నాప్ కేసులో కూడా మూలాలు రియల్ ఎస్టేట్ తగాదాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడి వివాహం ఇటీవలే జరిగింది తనకంటూ ప్రైవసీ కావాలనే ఉద్దేశంతో ఓ పెద్ద ఇల్లు నిర్మాణం చేపట్టి కుమారుడికి గిఫ్టుగా ఇచ్చాడు ఎంపీ. అనతి కాలంలోనే వ్యాపారంలో అగ్రస్థానంలో నిలిచిన ఆ పార్లమెంటు సభ్యుడు కుమారుడ్ని కిడ్నాప్ చేస్తే ఇంకేముంది మనం అడిగిందంతా ఇస్తారు ఇక మన సినిమా మారిపోతుందనుకున్నాడు కిడ్నాపర్ హేమంత్. కానీ చివరికి డామిట్ కథ అడ్డం తిరిగింది అనుకోవాల్సి వచ్చింది. ఎంపీ కుమారుడు .. విడిగా ఉంటున్నారని తెలుసుకున్న హేమంత్.. ఆలస్యం చేయకుండా గత కొద్ది రోజులుగా ఎంపీ కుమారుడు నివసిస్తున్న ప్రాంతంలో రెక్కీ నిర్వహించాడు. ఆ ఇంట్లో ఒక్కడే ఉంటున్నాడన్న విషయాన్ని తెలుసు కున్న కిడ్నాపర్ ముందుగా ఎంపీ కొడుకు కిడ్నాప్ చేసేందుకు సిద్ధం అయిపోయాడు ఈ కిడ్నాప్ లో పోలీసుల ఊహకందని విధంగా ఎవరినైతే కిడ్నాప్ చేశారా వారింట్లో పై 48 గంటలు కిడ్నాపర్ వాళ్లతో పాటు ఉన్నాడు. నిత్యం పర్యాటకులు అదే రోడ్లో తిరిగే అందమైన సముద్రానికి అతి దగ్గరలో ఎంపీ కుమారుడు శరత్ ఇల్లు ఉంది. ఇంట్లో శరత్ ఒక్కడే ఉన్నాడని గ్రహించిన కిడ్నా పర్లు మంగళవారం ఉదయమే ఆ ఇంట్లోకి ప్రవేశించారు. శరత్ ని తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఫోన్లలో ఇతరులకు అందుబాటులో ఉండేలా చూశారు. ఒక్కడినే కిడ్నాప్ చేస్తే మనము డిమాండ్ చేసిన డబ్బు ఎంపీ ఇవ్వడేమో అనే అనుమానం తో ఎంపీ భార్య జ్యోతిని కూడా కిడ్నాప్ చేసేందుకు మరో ఎత్తుగడ వేశాడు. ఎంతో చాకచక్యంగా కొడుకుతోనే తల్లిని అదే ఇంట్లోకి పిలిపించుకున్నాడు. తల్లి జ్యోతి ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత ఆమెను కూడా నిర్బంధించారు. ఆమెకి వస్తున్న ఫోన్లు కూడా మాట్లాడించే అవకాశాన్ని కల్పించారు ఎ వరికీ అనుమానం రాకుండా గత రెండు రోజులుగా ఎప్పుడు మాదిరిగానే ఎంపీ ఎంవీవి సత్యనారాయణ కొడుకు శరత్, భార్య జ్యోతి తో ఫోన్లు మాట్లాడుతూనే ఉన్నారు . అయితే బుధవారం జీవికి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఎంపీ సత్యనారాయణకు అనుమానం వచ్చింది. కనీసం తర్వాత అయినా రిప్లై ఇస్తారు కదా ఇవ్వలేదు ఏంటి అని ఆలోచనలో పడ్డ ఎంవివి సత్య నారాయణ అదే తడువుగా పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఎంపీ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు జీవి ఫోన్ ట్రాక్ చేశారు అప్పటికే భీమిలి మండలంలో ఉన్నట్లు కనుక్కున్నారు. ఇక సిపి త్రివిక్రవర్మ ఆదేశాలతో ముగ్గురు డిసిపిలు 15 టీములుగా విశాఖలో జల్లెడ పట్టారు. వారు పయనిస్తున్న కారును వెంబడించి ఛేజ్ చేసి పట్టుకున్నారు. ఎంవివి భార్య కొడుకును జీవిని సురక్షితంగా విశాఖ తీసు కొచ్చారు . వీరితో పాటు నిందితులను కూడా విశాఖ కమిషనరేట్ కు తరలించారు . కిడ్నాపర్లు ఎంవివి సత్యనారాయణ కుమారుడు శరత్ కు ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావు పై చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది.అధికార పార్టీ ఎంపీ కుటుంబానికే రక్షణ లేకుంటే సామాన్యులకు రక్షణ ఎక్కడ అని పలువురు చర్చించుకుంటున్నారు. తొలుత కిడ్నాప్ వ్యవహారం రహస్యంగా ఉంచిన పోలీసులు కిడ్నాప్ వార్త వైరల్ అవడంతో సినిమాల్లో పోలీసులు లేట్ గా ఎంట్రీ ఇచ్చినట్టు ఉంది విశాఖ కిడ్నాప్ వ్యవహారం.

## ఆదిపురుష్ విడుదల అభిమానుల సందోహం

విజయవాడ ప్రపంచవ్యాప్తంగా బాహుబలి ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమా విడుదల అయింది. దాదాపు 7వేల స్క్రీన్ ద్వారా సినిమాను విడుదల చేశారు. సినిమా హిట్ టాక్ రావడంతో అభిమానుల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. విజయవాడలోని దాదాపు అన్ని థియేటర్లలో కూడా ఆదిపురుష్ ఉదయం ఆటతో ప్రారంభమైంది. ప్రతి థియేటర్ వద్ద కోలాహలం నెలకొంది. అభిమానుల అంచనాలకు మించి సినిమాకు హిట్ టాక్ రావడంతో ఎక్కడికక్కడ అభిమానులు తమ అభిమాన హీరోకి పాలాభిషేకాలు నిర్వహించారు. గాంధీనగర్ రాజ్ యువరాజ్ థియేటర్ వద్ద అభిమానులు చిందులు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# ధర్మానలోనూ... నిరాశేనా

శ్రీకాకుళం, జూన్ 16, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో వైనాట్ 175 ధీమా పూర్తిగా అడుగంటిపోయింది. అయినా బింకంగా ఈ తొమ్మిది నెలలూ కష్టపడి పని చేద్దాం.. విజయం మనదే అని పార్టీ నేతలకు, క్యాడర్‌కు చెప్పుకుంటూ వస్తున్నారు.ఇంకా స్పష్టంగా చెప్పాలంటే పని చేయండంటూ వారిని బతిమలాడుకుంటున్నారు. అయితే ఆయన కేబినెట్ లో మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలూ, నాయకుల మాటలు మాత్రం పార్టీ పరాజయం ఇప్పటికే ఖరారైపోయిందన్నట్లు మాట్లాడుతున్నారు. తాజాగా రాష్ట్ర స్టాంప్లు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మన ప్రసాదరావు శ్రీకాకుళంలో చేసిన వ్యాఖ్యలు పార్టీ పరువును నిలువుగా గంగలో ముంచేశాయి. ఇంతకీ ఆయనేమన్నారంటే గత నాలుగేళ్లుగా వైసీపీ కార్యకర్తలు ఆర్థికంగా బాగా చితికిపోయారు.జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పార్టీ కార్యక్రమాల కోసం.. స్థానిక నేతలు, కార్యకర్తలు సొంత సొమ్ము ఖర్చు చేస్తూ వచ్చారు. ప్రభుత్వం కానీ, పార్టీ కానీ వారిని కనీసం పట్టించుకోలేదని ధర్మాన ప్రసాదరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచో వస్తున్న నగదుతో స్థానికంగా సమావేశాలు పెట్టడం లేదని.. కార్యకర్తల చేతి చమురు వదుల్చుకుని కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. మరోవైపు గత మార్చిలో శ్రీకాకుళంలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద నిధుల పంపిణీ కార్యక్రమంలో ఇదే ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ.. మగాళ్లు పోరంబోకులని.. తినేసి వెళ్లిపోతారని, ఇంటిని నడిపేది ఇల్లాలేనని.. అందుకే ఆమె పేరుతో ప్రభుత్వం పథకాలు అందిస్తోందని చెప్పారు. ఇటీవల కాలంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఏం మాట్లాడినా వార్తల్లో నిలుస్తున్నారు. ఎందుకంటే ఆయన మాటలు పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టేలా ఉంటున్నాయి. అయితే ధర్మాన లాంటి సీనియర్ రాజకీయ నాయకుడు ఏదో యథాలాపంగా, నోరు జారీ పార్టీకి నష్టం చేసేలా మాట్లడడమేమిటన్న ఆశ్చర్యం పార్టీ వర్గాల్లో వ్యక్తమౌతోంది.అదే సమయంలో వారిలో తనలో పార్టీ పట్ల, పార్టీ అధినేత పట్ల పేరుకున్న అసంతృప్తిని ఈ విధంగా వెళ్లగక్కుతున్నారా అన్న అనుమానాలూ వ్యక్తమౌతున్నాయి. అదీ కాక తన రాజకీయ వారసుడిగా తనయుడు మనోహర నాయుడికి పార్టీ టికెట్ కోసం ధర్మాన చేసిన విజ్ఞప్తిని సీఎం, పార్టీ అధినేత జగన్ నిరాకరించడం వల్లే ధర్మాన ప్రసాదరావు పార్టీకి చేటు కలిగేలా వ్యాఖ్యలు చేస్తున్నారన్న సందేహమూ వైసీపీ శ్రేణుల్లో వ్యక్తమౌతోంది

# నెల్లూరు కార్పొరేషన్ కహానీలు

నెల్లూరు, జూన్ 15, నెల్లూరు నగర పాలక సంస్థ అక్రమాలకు అడ్డాగా మారింది. కమిషనర్ వికాస్ మర్మత్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రెవెన్యూ విభాగంలో ఆ ముఖ్య అధికారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. కమిషనర్ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆ అధికారి దానిని అలుసుగా తీసుకుని తన ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ వస్తున్నారు. ఇప్పుడు అది పరాకాష్టకు చేరింది. ఎంతవరకు వెళ్లిందంటే కమిషనర్ పరోక్షంలో అంతర్గత బదిలీల వరకు వెళ్లింది. సాధారణంగా కార్పొరేషన్‌లో అంతర్గత బదిలీలు చేయాలంటే తొలుత కమిషనర్‌తో చర్చించాలి. అనంతరం ఫైల్ సిద్ధం చేసి ఆయనకు పంపాలి. అయితే ఆ అధికారి ఎక్కువ చనువు తీసుకుని ఇటీవల వివిధ విభాగాల సూపరింటెండెంట్లను బదిలీ చేయాలని ఫైల్ సిద్ధం చేశారు. ఇక ఎన్నికల సీజన్ వస్తుందని భావించిన ఆ సూపరింటెండెంట్లు రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా ఉంటాయని భావించి ఆ ముఖ్య అధికారిని ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకోవడంతో ఆయన హడావిడిగా అందుకు సంబంధించిన ఫైల్ సిద్ధం చేయించినట్లు తెలిసింది.ఈ విషయం అకౌంట్స్ విభాగంలో సూపరింటెండెంట్‌కు తెలిసి కమిషనర్ వద్దకు వెళ్లి తన గోడు వెళ్లబోసుకుని వచ్చినట్లు సమాచారం. ఆమె చెప్పిన సమాచారం విని కమిషనర్ ఒక్కసారిగా విస్తుపోయినట్లు సమాచారం. తనకు తెలియకుండానే కార్యాలయంలో ఇంత జరుగుతోందా అని ఆయన విస్తుపోయారట. అకౌంట్స్ విభాగం అధికారిణి చెప్పినట్లుగానే అంతర్గత బదిలీల ఫైల్ కమిషనర్ వద్దకు చేరింది. ఆ ఫైల్ చూడటంతోనే కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ ఫైల్ సిద్ధం చేసిన రెవెన్యూ విభాగం ముఖ్యఅధికారిని పిలిచి క్లాస్ పీకినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఆ అధికారి వ్యవహార శైలిపై అనేక విమర్శలున్నాయి. తన ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవడం, ఉద్యోగులను వేధించడం వంటి చర్యలకు పాల్పడుతుంటారనే విమర్శలున్నాయి.ఇటీవల కార్పొరేషన్ ట్రెజరీలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఏదో ఒక విషయంలో ఒక సలహా ఇచ్చాడని ఆ అధికారికి ఇగో దెబ్బతిన్నది. దాంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ నాకే సలహాలు ఇస్తావా అంటూ ఆ ఉద్యోగిని అక్కడి నుంచి బదిలీ చేయాలని హుకుం జారీ చేసినట్లు సమాచారం. ఆయన వ్యవహార శైలిపై లోతుగా విచారణ నిర్వహిస్తే మరిన్ని విశేషాలు, చేస్తున్న అక్రమాలు వెలుగుచూసే అవకాశం ఉంది. కమిషనర్ ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# విశాఖలో జీవన పరిస్థితులు

విశాఖపట్టణం, జూన్ 16.వైసీపీ పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యమని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎం.భరత్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విశాఖ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పర్యటిస్తామన్నారు. విశాఖలో జీవన పరిస్థితులు దారుణంగా ఉన్నాయని చెప్పారు. డ్రైనేజీ గోడలు కూలిపోయి ఏళ్లు గడుస్తున్నా నిర్మాణాలు లేవన్నారు. కాలుష్యం ఒక ప్రధాన సమస్యగా ఉందని, దోమల బెడద కూడా విపరీతంగా ఉందని తెలిపారు. పేదలకు మేలు చేయాలనుకుంటే టిడ్కో ఇళ్లు ఇప్పటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇచ్చిన పథకాలతో సంతోషంగా ఉన్నామని ఏ ఒక్కరూ చెప్పడంలేదన్నారు. ప్రతి వార్డులో పథకాలు ఆగిపోయాయన్న అంశాలే తమ దృష్టికి వచ్చాయన్నారు. హైదరాబాద్‌తో పోటీ పడాల్సిన నగరం నానాటికీ దిగజారిపోతోందని భరత్ ఆందోళన వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ ఆరు వారాల పాటు మీ కోసం మీ భరత్ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ప్రజల కష్టాలు సమస్యలు స్వయంగా తెలుసుకున్నామని చెప్పారు. పోర్టు ప్రదేశంలో బల్క్ కార్గో బహిరంగంగా విడిచి పెడుతున్నారని అన్నారు. దీని వల్ల కాలుష్య సమస్య తీవ్రంగా ఉందని, దానికి ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. పాతనగరంలో డ్రైనేజీ సమస్య ఉందని, తాగునీటి పైప్ లైన్లు దెబ్బతినడంతో చాలా ప్రాంతాల్లో కలుషిత నీటి సమస్య ఉందన్నారు. 33 వార్డు వెంకటేశ్వర మెట్టలో భూములపై దేవాదాయ శాఖ విభాగం వేధింపులు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. జగదాంబ , పూర్ణ మార్కెట్ కూడళ్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలని స్థానికులు చెప్పినట్లు తెలిపారు. పాతనగరం వాసులకు సబ్బవరం, పైడివాడ, అగ్రహారం గ్రామాల్లో గృహాలు ఎందుకు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ధరణి పోర్టల్ వింతలు



వరంగల్, జూన్ 16,ధరణితో భూ సమస్యల పరిష్కారం మాటేమిటోగానీ, కొత్త పంచాయితీలు పుట్టుకొస్తున్నాయి. ఇన్నాళ్లు రైతులకే చుక్కలు చూపించిన ధరణి.. ఇప్పుడు తహశీల్దార్లనూ ఓ రేంజ్‌లో వణికిస్తున్నది. ధరణిలో ఏ టు జడ్?కలెక్టర్లదే బాధ్యత అని ప్రభుత్వం ఢంకా బజాయించి చెబుతున్నా.. కలెక్టర్లు జారీ చేస్తున్న పట్టా పాసుపుస్తకాలపై మాత్రం తహశీల్దార్ల సంతకాలు ఉంటున్నాయి. ఎవరైతే ఫైల్?అప్రూవ్?చేస్తారో వారి సంతకమే ఉండాల్సి ఉండగా.. ధరణిలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతున్నది.అప్రూవల్ కలెక్టర్ ఇస్తున్నా.. సంతకం మాత్రం తహశీల్దార్లది ఉంటున్నది. రేపేమైనా కోర్టు చిక్కులు వస్తే.. ఏ పాపం ఎరగని తహశీల్దార్లు కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుంది. అసలు అన్ని పనులు కలెక్టర్లు చేయాలన్న ఆలోచనే అసంబద్ధమైనదని రెవెన్యూ వర్గాలు విమర్శిస్తున్నాయి. ఏదిఏమైనా రెండున్నరేండ్లుగా లక్షలాది పట్టాదార్?పాస్‌పుస్తకాలపై కలెక్టర్లు యథేచ్ఛగా తహశీల్దార్ల డిజిటల్ సంతకాలు పెడుతుండటం రెవెన్యూ అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది. తహశీల్దార్ల డిజిటల్ సంతకాలతో పాస్? పుస్తకాలకు అప్రూవల్స్? ఇస్తున్నారు. అదీ ఒకటీ, అరా అనుకుంటే పొరపాటే.. ధరణి మాడ్యూళ్లు ఇచ్చిన విశేషాధికారాలతో కలెక్టర్లు.. లక్షలాది పట్టదారు పాస్? పుస్తకాల్లో తాసిల్దార్ల సంతకాలు పెట్టేశారు. రెండున్నరేండ్లుగా ఈ తంతు కొనసాగుతున్నా.. సీసీఎల్?ఏ అధికారులు గానీ, సర్కారు గానీ ఈ విషయాన్ని గుర్తించకపోవడం గమనార్హం. ఇది ముమ్మాటికీ ఫోర్జరీనే అని రెవెన్యూ ఉద్యోగులు, అధికారులంతా గుర్తించినప్పటికీ బయటికి చెప్పలేకపోతున్నారు.కలెక్టర్ల ఆమోదించే ఫైళ్లపైన ఆయన సంతకానికి బదులుగా తహశీల్దార్ల సంతకాలే ఎందుకు పెట్టాలి? కలెక్టర్ సంతకం ఎందుకు పెట్టడం లేదు? ధరణి మాడ్యూళ్ల ప్రకారం రిపోర్టులు మాత్రమే తయారు చేయాలి. వారి నివేదికల ఆధారంగా కలెక్టర్ ఆమోదించొచ్చు.. తిరస్కరించొచ్చు. అలాగే ఏదైనా సమస్య పరిష్కారంలో తహశీల్దార్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చినా కలెక్టర్ ఆమోదించే అవకాశం ఉన్నది. అలాంటి సందర్భాల్లోనూ తహశీల్దార్ల సంతకాలతో కలెక్టర్లు

### ఎమ్మార్వో ఫోర్జరీ సంతకం

ఆమోదిస్తుంటే ఫోర్జరీ అనకపోతే ఏం అంటారని రెవెన్యూ అధికారులు ప్రశ్నిస్తున్నారు.తమకు తెలియకుండానే కలెక్టరేట్లలోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది తహశీల్దార్ల డిజిటల్ సంతకాలతో పట్టాదారు పాసు పుస్తకాలు.. ఇతర ఫైళ్లను క్లియర్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది సరైంది కాదని కలెక్టర్లకూ తెలుసు. కానీ, తన సంతకానికి బదులుగా మండల స్థాయి అధికారి సంతకంతో ఫైళ్ల క్లియరెన్స్ చేస్తున్నామని గుర్తించినా ప్రభుత్వానికి మాత్రం నివేదించడానికి జంకుతున్నారు. ధరణి పోర్టల్ లో ఆప్షన్ల మార్పుతో ఈ ఫోర్జరీ బాగోతానికి తెర పడుతుంది. కానీ, రానున్న రోజుల్లో ఏవైనా కేసులు ఎదుర్కోవాల్సి వస్తే తప్పు చేయని తహశీల్దార్లే బాధ్యులవుతారని రెవెన్యూ శాఖలో పెద్ద చర్చనే నడుస్తున్నది.భూ సంబంధ సమస్యలన్నీ కలెక్టర్లు పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. వీఆర్వో స్థాయి నుంచి కలెక్టర్? వరకు చేసే పనులన్నీ వారే నిర్వర్తించాల్సి వస్తున్నది. అప్పుడేమో ఇది కష్టమని, అసాధ్యమని ఏ కలెక్టర్ ?చెప్పే సాహసం చేయలేదు. ఇప్పుడేమో తహశీల్దార్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా చేసుకుని బయోమెట్రిక్?తో వారి డిజిటల్?సంతకాలనే పెట్టేస్తున్నారు. తెలంగాణ భూమి హక్కులు, పట్టాదారు పాసు పుస్తకాల చట్టం 2020 ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల జారీ తహశీల్దార్లకే ఉంది.తహశీల్దార్లు తిరస్కరించిన ఫైళ్లను కూడా కలెక్టర్?అప్రూవల్?చేస్తే సమస్య ఎవరికి? ఎవరు బాధ్యులు? తహశీల్దార్లు చేయొద్దన్న పనులు కూడా కలెక్టర్లు పూర్తి చేస్తే ఇక్కట్లే కదా! నిజానికి అన్ని పనులు కలెక్టర్లతోనే చేయించాలన్న ఆలోచనే అసంబద్ధమని రెవెన్యూ వర్గాలు విమర్శిస్తున్నాయి. నిజానికి తహశీల్దార్లు పంపిన నివేదికను ఆమోదించి పని పూర్తి చేసే బాధ్యతను డివిజన్? స్థాయి వాళ్లకు అప్పగించొచ్చు. కానీ అధికారమంతా కలెక్టర్ల చేతిలోనే ఉంచుకోవాలనుకోవడంలోనే కుట్ర దాగి ఉన్నదన్న అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు పెద్దల భూములను క్లియర్ చేయించుకునేందుకు కలెక్టర్ స్థాయిలోనైతే పనులు చకచకా అవుతాయి. అందుకే వాళ్ల సంతకాలతో కలెక్టర్లు పూర్తి చేస్తున్నారేమోనని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ధరణి పోర్టల్?ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు కలెక్టర్ ?బయోమెట్రిక్?తో పరిష్కరిస్తే తహశీల్దార్ల సంతకాలే వస్తున్నాయి. ఎవరు ఫైనల్?చేస్తే వారి సంతకంతో కూడిన పత్రాలు, పాసు పుస్తకాలు రావడం కరెక్ట్. కానీ తెలంగాణలో మాత్రం కింది స్థాయి అధికారి డిజిటల్?సంతకం వచ్చేటట్లుగా ధరణి పోర్టల్‌ను రూపొందించారు. దీనినే బ్యూటీ ఆఫ్?ధరణి పోర్టల్?అని తహశీల్దార్లు ఎద్దేవా చేస్తున్నారు. తహశీల్దార్లకు?బయోమెట్రిక్, డిజిటల్?కీ ఇవ్వకపోయినా వారి సంతకం వచ్చేలా చేయడం ధరణి పోర్టల్?లోని అతి పెద్ద పొరపాటుగా చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఇంకేవైనా చేయడానికి ఆస్కారం లేదని ఉన్నతాధికారులేవైనా గ్యారంటీ ఇస్తారా? అని వారు ప్రశ్నిస్తున్నారు.పెండింగ్ మ్యుటేషన్ విషయంలో ఓ తహశీల్దార్‌చెక్ లిస్టులో "నాట్ రికమండెడ్ యస్ ద సెల్లర్ ఈజ్ నాట్ ద పట్టాదార్" రిమార్కుతో పంపారు. కానీ అది అప్రూవ్ అయ్యింది. ఇదే విషయమై కలెక్టరేట్‌లోని ధరణి కోఆర్డినేటర్‌ను ప్రశ్నిస్తే ఓవర్?లుక్ అయ్యిందని సమాధానమిచ్చినట్లు తెలిసింది. అప్రూవల్ పొందిన వ్యక్తి స్లాట్ బుక్ చేసుకుని వచ్చి రిజిస్ట్రేషన్ చేయమన్నాడు. ఇప్పుడు గుర్తించకుండానే రిజిస్ట్రేషన్ చేసేస్తే చేతులు మారే ప్రమాదం ఉన్నది. ఇలాగే కొన్ని జిల్లాల్లో తహశీల్దార్లు రికమండ్ చేసినా కలెక్టర్లు పెండింగులో ఉంచుతున్నారని తెలిసింది.లేదంటే కొన్ని సర్వే నంబర్లు అప్రూవ్? చేయడం, మరికొన్నింటిని పెండింగు పెట్టడమో చేస్తూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖరీదైన భూములు, రియల్?ఎస్టేట్? విస్తృతంగా సాగే ప్రాంతాల్లో తహశీల్దార్లు ఆమోదించిన ఫైళ్లు కూడా కలెక్టరేట్?లో పెండింగులో ఉంచుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజానికి ధరణి పోర్టల్?ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరించేందుకు పూర్తి బాధ్యతను కలెక్టర్లదే. వీటి కోసం తహశీల్దార్లు రిపోర్టు ఇవ్వాలని ఎక్కడా లేదు. అయినా ఈ తతంగం కొనసాగుతూనే ఉన్నది.

## మ్యూజియానికి నెహ్రూ పేరు తొలగింపు : మోదీ సర్కార్‌పై జైరాం రమేష్ ఫైర్



న్యూఢిల్లీ : నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ పేరు మార్చడం పట్ల మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ మండిపడ్డారు. ఎన్ఎంఎంఎల్ అనేది ప్రపంచ మేథో భాండాగారమని, పుస్తకాలు, ఆర్కైవ్స్‌కు పెట్టింది పేరని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చిల్లర రాజకీయాలు, ప్రతీకారంతో రగులుతున్నారని ట్విట్టర్ వేదికగా జైరాం రమేష్ ఆక్షేపించారు.ఈ ప్రతిష్టాత్మక మ్యూజియానికి నెహ్రూ పేరును తొలగించి ప్రధానమంత్రి మ్యూజియం అండ్ సొసైటీగా నామకరణం చేయడం తగదని వ్యాఖ్యానించారు. 59 ఏండ్లకు పైగా ఎన్ఎంఎంఎల్ అంతర్జాతీయ మేధో భాండాగారంగా విలసిల్లుతోందని, ఆధునిక భారత నిర్మాత వారసత్వ పరంపర కొనసాగిస్తోందని అయితే ఓ చిన్న వ్యక్తి తనకు తాను విశ్వగురుగా చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ నేత ఎద్దేవా చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎన్ఎంఎంఎల్ సొసైటీ నడుస్తుండగా సభ్యులుగా కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్, కిషన్ రెడ్డి, అనురాగ్ ఠాకూర్ సహా 29 మంది సభ్యులున్నారు.

## ఒకేసారి 41 ఉపగ్రహాలను ప్రయోగించిన చైనా



బీజింగ్: లాంగ్ మార్చ్ 2డీ రాకెట్‌ను చైనా ప్రయోగించింది. ఆ రాకెట్ ద్వారా 41 ఉపగ్రహాలను పంపించింది. దీంతో డ్రాగన్ దేశం కొత్త రికార్డును నెలకొల్పింది. ఒకే మిషన్‌లో ఆ శాటిలైట్లను పంపడం ఇదే తొలిసారి. షాంగ్జి ప్రావిన్సులో ఉన్న తైయువన్ శాటిలైట్ లాంచ్ సెంటర్ నుంచి రాకెట్‌ను ప్రయోగించారు. లాంగ్ మార్చ్ రాకెట్ సిరీస్‌లో ఇది 476వ ఫ్లయిట్ మిషన్ కావడం విశేషం.చైనా ప్రయోగించిన శాటిలైట్లు.. కమర్షియల్ రిమోట్ సెన్సింగ్ సర్వీసులను కల్పించనున్నాయి. ఆ శాటిలైట్లలో 36 జిలిన్-1 సిరీస్‌కు చెందినవి. ఇప్పటి వరకు చైనా మొత్తం 108 జిలిన్-1 శాలిలైట్లను ప్రయోగించింది. తొలిసారి జిలిన్-1 శాటిలైట్‌ను 2015లో చైనా ప్రయోగించింది. ఆ శాటిలైట్ బరువు సుమారు 420 కేజీలు ఉంటుంది. ప్రస్తుతం ఆ శాటిలైట్ల బరువు కేవలం 22 కిలోలు మాత్రమే. కొన్ని రోజుల క్రితమే చైనా ముగ్గురు వ్యోమగాముల్ని స్పేస్ స్టేషన్‌కు పంపిన విషయం తెలిసిందే.

## ఢిల్లీ, పంజాబ్ రేసు నుంచి కాంగ్రెస్ తప్పుకుంటే ఎంపీ, రాజస్థాన్‌లో పోటీకి దూరం : ఆప్



న్యూఢిల్లీ : 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో పోటీ చేయకుంటే తాము మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో పోటీకి దూరంగా ఉంటామని ఆప్ ప్రతిపాదించింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోదీ సారధ్యంలోని బీజేపీ మరోసారి విజయం సాధిస్తే దేశం నియంతృత్వంలోకి వెళుతుందని ఆప్ జాతీయ ప్రతినిధి, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆందోళన వ్యక్తం చేశారు.మోదీ దేశ రాజ్యాంగాన్ని మార్చి తాను బతికున్నంత వరకూ దేశానికి ఆయననే రాజుగా ప్రకటించుకునే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి వ్యవస్థలను ఉసిగొల్పి విపక్ష నేతలను జైళ్లలో పెట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ పార్టీపైనా ఆప్ నేత విమర్శలు గుప్పించారు. ఆప్ ఆలోచనలను కాంగ్రెస్ కాపీ కొడుతున్నదని ఆరోపించారు.నాయకుల కొరత కాంగ్రెస్‌ను వేధిస్తుండగా, ఆ పార్టీకి ఐడియాలు కూడా కరువయ్యాయని ఎద్దేవా చేశారు. ఉచిత విద్యుత్, నీరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఆప్ ఐడియాలు, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కాపీ కొడుతోందని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రణాళికలకు అరవింద్ కేజ్రీవాల్ గ్యారంటీలు అని పేరు పెట్టగా కాంగ్రెస్ ఈ పదాన్ని కూడా కాపీ కొట్టిందని అన్నారు. ఢిల్లీ ఆర్డినెన్స్‌పై ఆప్ నిరసనలకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించని నేపథ్యంలో ఆప్ నేత భరద్వాజ్ కాంగ్రెస్‌పై విమర్శలకు దిగడం గమనార్హం.

## కేంద్రం తీరును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి



బెంగళూరు: కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డీకే శివకుమార్ చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము ప్రజలకు ఇచ్చిన ఉచిత బియ్యం హామీ నెరవేర్చకుండా కేంద్రం కుట్రలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు.బీజేపీవి విద్వేష రాజకీయాలని డీకే శివకుమార్ మండిపడ్డారు. కేంద్రం ఎన్ని ఎత్తులు వేసినా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఉచిత బియ్యం హామీని తాము నెరవేర్చి తీరుతామని ఆయన స్పష్టంచేశారు. కాగా, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ.. తాము గెలిస్తే 'అన్న భాగ్య' పథకం కింద పేద కుటుంబాల్లో ప్రతి వ్యక్తికి 10 కేజీల చొప్పున బియ్యం ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చింది. దాంతో ప్రజలు బీజేపీని మట్టికరిపించి కాంగ్రెస్‌కు పట్టంకట్టారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని 'ఫుడ్ కార్పోషన్ ఆఫ్ ఇండియా (ఈఅఎ)' నుంచి అవసరమైన బియ్యం కొనుగోలుకు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు సిద్ధమైంది. కానీ, అందుకు కేంద్రం మోకాలడ్డింది. ఎఫ్‌సీఐ నుంచి రాష్ట్రాలు బియ్యం కొనుగోలు చేసే నిబంధనల్లో మార్పులు చేసింది. కేవలం ఈశాన్య రాష్ట్రాలు మాత్రమే ఎఫ్‌సీఐ నుంచి బియ్యం కొనుగోలు చేసేలా రూల్స్ మార్చినట్లు తెలిసింది .దాంతో కేంద్ర ప్రభుత్వ తీరుపై కర్ణాటక సర్కారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. విద్వేష రాజకీయాలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా ఆందోళనకు దిగాలని కర్ణాటక సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 20న రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు నిరసన ప్రదర్శనలు చేపడుతాయని డీకే శివకుమార్ వెల్లడించారు.

## పేరెంట్స్ కంటే ముందే నిద్ర లేచిన బాలుడు..

### 8వ అంతస్తు నుంచి కిందపడి మృతి

లక్నో: ఒక బాలుడు తల్లిదండ్రుల కంటే ముందే నిద్ర లేచాడు. అపార్ట్‌మెంట్ బిల్డింగ్ 8వ అంతస్తు నుంచి కిందపడి మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఈ సంఘటన జరిగింది. సెక్టార్ 78లో ఉన్న హైడ్ పార్క్ సొసైటీ అపార్ట్‌మెంట్ కాంపెక్స్‌లోని ఒక బిల్డింగ్ 8వ అంతస్తులో ఒక కుటుంబం నివసిస్తున్నది. అయితే శుక్రవారం ఉదయం 5.45 గంటలకు 5 ఏళ్ల బాలుడు నిద్ర నుంచి లేచాడు. బాల్కానీలోకి వెళ్లి అక్కడి గ్రిల్ నుంచి కిందకు పడ్డాడు. బిల్డింగ్ 8వ అంతస్తు నుంచి పడి తీవ్రంగా గాయపడిన ఆ బాలుడ్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.కాగా, తమ ఐదేళ్ల కుమారుడు అప్పుడప్పుడు తమ కంటే ముందుగానే మేల్కొంటాడని తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. నిద్ర నుంచి లేచిన తర్వాత అన్ని గదుల్లో తిరుగుతుంటాడని చెప్పారు. మరోవైపు శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యుల కన్నా ముందే నిద్రలేచిన ఆ బాలుడు మొక్కల కుండీలు ఉండే బాల్కానీలోకి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మొక్కల కుండీలపైకి ఎక్కిన ఆ చిన్నారి బాల్కానీ గ్రిల్ నుంచి కింద పడి చనిపోయినట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



## గుండె సర్జరీ చేసి సీజర్స్‌ను శరీరంలోనే వదిలేశారు.. డాక్టర్లపై ఫిర్యాదు

జైపూర్: గుండె సర్జరీ చేసిన డాక్టర్లు శరీరంలోనే సర్జికల్ కత్తుల్ని వదిలివేసినట్లు రాజస్థాన్‌కు చెందిన కుటుంబం ఆరోపించింది. జైపూర్‌లోని ఫోర్టిస్ హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే తమ తండ్రి చనిపోయినట్లు ఓ వ్యక్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చాడు. ఆపరేషన్ తర్వాత తన తండ్రి ఆరోగ్యం క్షీణించిందని, సర్జరీ జరిగిన 12 రోజుల తర్వాత అతను చనిపోయాడని, దహనం తర్వాత చితాభస్మం కోసం శ్మశానవాటికకు వెళ్తే ఆ ప్రాంతంలో సర్జికల్ కత్తులు దొరికినట్లు ఆ వ్యక్తి ఆరోపించాడు. ఆ కుటుంబం హాస్పిటల్‌కు ఫిర్యాదు చేస్తే వాళ్లు ఆ ఆరోపణలను కొట్టిపారేశారు. జవహార్ సర్కిల్ పోలీసు స్టేషన్‌లో ఆ ఫ్యామిలీ ఫిర్యాదు చేసింది.నగరంలోని మాన్‌సరోవర్ ఏరియాకు చెందిన కమల్ అనే వ్యక్తి ఈ ఫిర్యాదు ఇచ్చాడు. ఫోర్టిస్ హాస్పిటల్ జోనల్ డైరెక్టర్ నీరవ్ భన్సల్ ఆ ఆరోపణలను కొట్టిపారేశారు. తమ వద్ద సర్జరీ జరిగిన తర్వాత ఎక్స్‌రే రిపోర్టులు ఉన్నాయన్నారు. చనిపోయిన వ్యక్తి శరీరంలో ఎటువంటి సర్జికల్ వస్తువులు లేవన్నారు. అయితే రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రసాది లాల్ మీనా ఆధర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ ఫిర్యాదుపై కమిటీ దర్యాప్తు చేపట్టనున్నది.



## రాజస్థాన్ కు భారీ వర్ష సూచన..

### ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ



అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్‌జాయ్ తుపాను గురువారం అర్ధరాత్రి తర్వాత గుజరాత్ లోని కచ్ ప్రాంతంలో తీరం దాటింది. తీరం దాటిన సమయంలో ఈ తుపాను గుజరాత్ లో అల్లకల్లోలం సృష్టించింది. ప్రస్తుతం ఈ తుపాను బలహీనపడిందని వాతావరణ శాఖ తెలిపింది.సౌరాష్ట్ర-కచ్ మీదుగా మధ్యాహ్నం సమయంలో క్రమంగా బలహీనపడినట్లు తెలిపింది. ప్రస్తుతం దక్షిణ రాజస్థాన్‌వైపు కదులుతున్న తుపాను.. సాయంత్రానికి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో రాజస్థాన్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. జూన్ 16, 17 తేదీల్లో రాజస్థాన్ లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రాజస్థాన్ లోని బార్మర్, జాలోర్, జైసల్మేర్, జోధ్ పూర్, పాలి తదితర ప్రాంతాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది .తుపాను కారణంగా శుక్ర, శనివారాల్లో బార్మర్-జోధ్ పూర్ మధ్య నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయాలని రైల్వే నిర్ణయించింది. మరోవైపు లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో.. జోధ్ పూర్ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేశారు. మరోవైపు జైసల్మేర్ లోని డబ్లా గ్రామం నుంచి 100 కుటుంబాలకు చెందిన సుమారు 450 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# ఆఫ్ఘన్‌తో ఏకైక టెస్టు.. చరిత్ర సృష్టించిన బంగ్లా బ్యాటర్



అఫ్గానిస్తాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టులో బంగ్లాదేశ్ స్టార్ బ్యాటర్ నజ్ముల్ హ్పసెన్ షాంటో చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించిన షాంటో 175 బంతుల్లో 146 పరుగులు చేశాడు..తాజాగా రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ మార్క్ అందుకున్నాడు. 115 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్న షాంటో ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు ఉన్నాయి.ఈ నేపథ్యంలో నజ్ముల్ షాంటో ఒక అరుదైన రికార్డు అందుకున్నాడు. బంగ్లాదేశ్ తరపున ఒక టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలు బాదిన రెండో క్రికెటర్‌గా నిలిచాడు. ఇంతకముందు మోమినుల్ హక్ 2018లో శ్రీలంకతో చిట్టగాంగ్ వేదికగా జరిగిన టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 176, రెండో ఇన్నింగ్స్‌లో 105 పరుగులు చేశాడు. ఇక టెస్టుల్లో అఫ్గానిస్తాన్ జట్టుపై ఒక టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు బాదిన తొలి క్రికెటర్‌గా షాంటో నిలిచాడు. ఇక ఓవరాల్ టెస్టు క్రికెట్ జాబితాలో నజ్ముల్ హ్పసెన్ షాంటో 91వ క్రికెటర్‌గా నిలిచాడు.ఇక టెస్టు మ్యాచ్ విషయానికి వస్తే బంగ్లాదేశ్ భారీ విజయం దిశగా అడుగులు వేస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే ఆలౌట్ అయిన అఫ్గన్‌ను ఫాలోఆన్ ఆడించకుండా రెండో ఇన్నింగ్స్ ఆడుతున్న బంగ్లా మూడోరోజు ఆటలో లంచ్ విరామ సమయానికి రెండు వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. షాంటో 112, మోమినుల్ హక్ 43 పరుగులతో ఆడుతున్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ 491 పరుగుల



ఆధిక్యంలో ఉంది. ఆటకు ఇంకా రెండురోజులు మిగిలి ఉండడంతో బంగ్లాదేశ్ భారీ విజయాన్ని నమోదు చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# బీసీసీఐలోకి చేతన్ శర్మ.. మరోసారి సెలెక్టర్‌గా బాధ్యతలు



భారత క్రికెట్ జట్టు మాజీ ఆల్ రౌండర్, బీసీసీఐ మాజీ చీఫ్ సెలక్టర్ చేతన్ శర్మ తిరిగి సెలక్షన్ బాధ్యతలను చేపట్టాడు. ఓ ప్రముఖ న్యూస్ ఛానెల్ చేసిన స్టింగ్ ఆపరేషన్‌లో చేతన్ శర్మ అడ్డంగా బుక్కైన విషయం తెలిసిందే.టీమిండియా ఫేక్ ఫిట్ నెస్ సీక్రెట్స్, ఆటగాళ్ల ఎంపిక, విశ్రాంతి పేరుతో ఆటగాళ్లను ఆటకూ దూరం చేసే అదృష్టశక్తులు, ఎవరిని డ్రాప్ చేయాలి, ఎవరికి ఛాన్స్ ఇవ్వాలని అనేది నిర్ణయించేది ఎవరు?బీసీసీఐ చీఫ్ గా సౌరబ్ గంగూలీకి, విరాట్ కోహ్లీకి మధ్య జరిగిన ఘర్షణల గురించి.. విరాట్ కోహ్లీకి, రోహిత్ శర్మ మధ్య ఉన్న ఈగో క్లాషెస్ గురించి.. ఇలా చెప్పుకుంటూపోతే బిసిసిఐకి సంబంధించిన ఎన్నో సంచలన విషయాలు బయటపడ్డాయి. దీంతో అతడు బీసీసీఐ చీఫ్ సెలక్షన్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.చేతన్ స్వయంగా బీసీసీఐకి తన రాజీనామాను సమర్పించాడు. అప్పటి నుంచి నాలుగు నెలల పాటు ఎవరికి కనిపించని చేతన్ శర్మ కనీసం సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా లేడు.అయితే తాజాగా మరోసారి సెలక్షన్ కమిటీలో బాధ్యతలు చేపట్టాడు. కానీ జాతీయ జట్టుకు చీఫ్ సెలక్టర్‌గా కాకుండా నార్త్ జోన్ సెలక్షన్ కమిటీలో చైర్మెన్ గా బాధ్యతలు తీసుకున్నాడు. దులీప్ ట్రోఫీలో భాగంగా నార్త్ జోన్ టీమ్ కు సెలక్షన్ కమిటీలో చేతన్ శర్మ భాగమయ్యాడు.దులీప్ ట్రోఫీలో భాగంగా చేతన్ శర్మ సారథ్యంలోని నార్త్ జోన్.. తమ జట్టుకు మన్‌దీప్ సింగ్ ను సారథిగా ఎంపిక చేసింది. ఐపీఎల్ లో పంజాబ్ కింగ్స్ తరపున అదగరొట్టిన పంజాబ్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ తో పాటు ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ సంచలనం నెహల్ వధెరా లు కూడా నార్త్ జోన్ లో ఉన్నారు. కాగా ఈ టీమ్ లో జయంత్ యాదవ్ ఒక్కడే క్యాప్డ్ ప్లేయర్ గా ఉన్నాడు.

# షేన్ వార్న్ బయోపిక్.. శృంగార సన్నివేశం చేస్తూ ఆస్పత్రిపాలు



ఆస్ట్రేలియా దిగ్గజ బౌలర్ షేన్ వార్న్ గతేడాది మరణించిన సంగతి తెలిసిందే. ప్రపంచ క్రికెట్ లో అత్యుత్తమ స్పిన్ బౌలర్లల ఒకడిగా పేరుగాంచిన షేన్ వార్న్ గతేడాది థాయ్‌లాండ్ వెకేషన్ లో ఉన్నప్పుడు గుండెపోటుతో చనిపోయాడు.కాగా టెస్ట్ క్రికెట్‌లో తనదైన ముద్ర వేసిన ఈ స్పిన్ మాంత్రికుడు 145 టెస్టుల్లో 708 వికెట్లు.. 194 వన్డేల్లో 293 వికెట్లు.. ఓవరాల్‌గా వెయ్యి వికెట్లు తీసిన ఘనత వార్న్ సొంతం. అయితే ఆటలో ఎంత కీర్తిప్రతిష్టలు అందుకున్నాడో వ్యక్తిగత జీవితంలోనూ అన్నే వివాదాలు చుట్టుముట్టాయి. అందుకే వార్న్‌పై బయోపిక్ అనగానే క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి రేపింది. ప్రస్తుతం వార్నీ పేరుతో దిగ్గజ స్పిన్నర్ బయోపిక్ తెరకెక్కుతుంది.అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్ లో ఓ అపశ్రుతి చోటు చేసుకుంది. షూటింగ్ లో భాగంగా శృంగార సన్నివేశం చేయబోయి లీడ్ యాక్టర్స్ ఆసుపత్రి పాలయ్యారు. ఈ మూవీలో షేన్ వార్న్ పాత్రలో ఆస్ట్రేలియా నటుడు అలెక్స్ విలియమ్స్ నటిస్తుండగా.. అతని భార్య సిమోన్ పాత్రలో మార్నీ కెన్నెడీ నటిస్తోంది.ఈ ఇద్దరూ కథలో భాగంగా శృంగారం సీన్‌లో నటించాల్సి వచ్చింది. అయితే అది కాస్తా గాడి తప్పడంతో వీళ్లను హుటాహుటిన ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. అలెక్స్ తలకు గాయం కాగా.. కెన్నెడీ మణికట్టుకు దెబ్బ తగిలింది. ప్రమాదంపై మార్నీ కెన్నెడీ స్పందించింది."షేన్, సిమోన్ యుక్త వయసులో ఉన్న సమయంలో జరిగే సీన్ అది. మేము కారిడార్ లో నడుస్తూ వెళ్తుంటాం. అక్కడున్న బెడ్ పై పడిపోవాలన్నది సీన్. కానీ మేమిద్దరం బెడ్ పై కాకుండా కింద పడిపోయాం. వెంటనే మా ఇద్దరినీ ఎమర్జెన్సీ రూమ్ కు తరలించారు. అలెక్స్ తలకు బ్యాండేజ్ వేశారు. నాకు మణికట్టు గాయమైంది" అని కెన్నెడీ చెప్పుకొచ్చింది.షేన్ వార్న్ జీవితంపై తెరకెక్కుతున్న ఈ మినీ సిరీస్ కు ''వార్నీ'' అనే టైటిల్ పెట్టారు. షేన్ వార్న్ ను అందరూ ముద్దుగా వార్నీ అని పిలిచే వారు. ఈ సిరీస్ లో వార్న్ జీవితానికి సంబంధించిన అన్ని ముఖ్యమైన విషయాలు, క్రికెట్ లో అతడు అత్యున్నత స్థాయికి ఎదిగిన విధానం, వివాదాలను కూడా చూపించనున్నారు. ఇంగ్లిష్ నటి లిజ్ హర్లీతో వార్న్ కు ఉన్న సంబంధం గురించి కూడా ఈ సిరీస్ లో ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు.

# బైక్ పై చక్కర్లు కొట్టిన ధోనీ.. వీడియో..!



టీమిండియా మాజీ సారథి, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎమ్ఎస్ ధోనీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఈ మిస్టర్ కూల్ కి కార్లు, బైక్ లు అంటే అమితమైన పిచ్చి. మార్కెట్‌లోకి కొత్తగా ఏ వాహనం వచ్చిన తన గ్యారేజీలోకి చేరాల్సిందే. ఇప్పటికే ధోనీ గ్యారేజీలో ఎన్నో లగ్జరీ కార్లు, బైక్‌లు ఉన్నాయి.తన బిజీ షెడ్యూల్ నుంచి ఏమాత్రం ఖాళీ దొరికినా సరే రాంచీ వీధుల్లో ఆయా వాహనాలపై ఫ్రెండ్స్, ఫ్యామిలీతో సరదాగా షికారుకెళ్తుంటారు. రోడ్లపై రైడ్ ను ఎంజాయ్ చేస్తూ సరదాగా గడుపుతుంటారు. తాజాగా ధోనీ బైక్ పై చక్కర్లు కొడుతున్న వీడియో ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది. శ్రీశాంత్ (రాతీవవబజీనిబిష్ట్ర)తో కలిసి ధోనీ సరదాగా బైక్ రైడ్ ను ఎంజాయ్ చేశాడు. అయితే, ఇది పాతవీడియో అని తెలుస్తోంది.

## యాషెస్ సమరం.. పరుగుల వరద పారించిన టాప్-10 బ్యాటర్లు

ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ సమరానికి తెరలేవనుంది. ప్రస్తుతం యాషెస్ సిరీస్‌కు ఇంగ్లండ్ వేదిక కానుంది.ఐదు మ్యాచ్‌ల టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇవాళ(జూన్ 16న) ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. యాషెస్ ట్రోఫీ ప్రస్తుతం ఆస్ట్రేలియా వద్ద ఉండగా.. 2015 తర్వాత మళ్లీ యాషెస్ గెలవని ఇంగ్లండ్ ఈసారి ఎలాగైనా ఆసీస్‌ను దెబ్బతీయాలని కంకణం కట్టుకుంది.బజ్‌బాల్‌తో దూకుడైన ఆటతీరు ప్రదర్శిస్తున్న ఇంగ్లండ్‌ను.. ఇటీవలే ప్రపంచ టెస్టు చాంపియన్‌గా అవతరించిన ఆసీస్ ఏ మేరకు నిలువరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇక ప్రతిష్టాత్మక సిరీస్‌లో పరుగుల వరద పారడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకవైపు వికెట్లతో బౌలర్లు చెలరేగితే.. మరోపక్క బ్యాటర్లు సెంచరీలు, డబుల్ సెంచరీలు అందుకోవాలని చూస్తుంటారు. ఆసీస్ త్రయం స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్, ట్రెవిస్ హెడ్ సూపర్‌ఫామ్‌లో ఉండడం కలిసొచ్చే అంశం. వీరి నుంచి భారీ ఇన్నింగ్స్‌లు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యాషెస్ చరిత్రలో పరుగుల వరద పారించి టాప్–10 క్రికెటర్లను ఇప్పుడు చూద్దాం.ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ యాషెస్ సిరీస్‌లో లీడింగ్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. యాషెస్ సిరీస్‌లో 37 టెస్టులాడిన బ్రాడ్‌మన్ 5028 పరుగులు సాధించాడు. ఈ దిగ్గజం చేసిన 10వేల పరుగుల్లో సగం పరుగులు యాషెస్ సిరీస్‌లోనే వచ్చాయంటే బ్రాడ్‌మన్ ఎంత కసితో ఆడాడో అర్థమవుతుంది. 90 సగటుతో బ్యాటింగ్ చేసిన బ్రాడ్‌మన్ 1930లో జరిగిన సిరీస్‌లో ఏకంగా 974 పరుగులు సాధించాడు. ఇప్పటికి ఇదే అత్యధికంగా ఉంది.

జాక్ హబ్స్:ఇంగ్లండ్ దిగ్గజ క్రికెటర్‌గా పేరు పొందిన జాక్ హబ్స్ యాషెస్‌లో 41 టెస్టులాడి 3636 పరుగులు సాధించాడు. 12 సెంచరీలు బాదిన జాన్ హబ్స్ బెస్ట్ ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు.

అలెన్ బోర్డర్:ఇంగ్లండ్ దిగ్గజ కెప్టెన్ అలెన్ బోర్డర్‌కు కూడా యాషెస్ సిరీస్‌లో మంచి రికార్డు ఉంది. 28 టెస్టులు ఆడిన అలెన్ బోర్డర్ 55.55 సగటుతో 3222 పరుగులు చేశాడు.

స్టీవ్ వా:

ఆసీస్ దిగ్గజ కెప్టెన్‌గా పేరు పొందిన స్టీవ్ వాకు కూడా యాషెస్‌లో మంచి రికార్డు ఉంది. ఆల్‌రౌండర్‌గా తనదైన ముద్ర వేసిన స్టీవ్ వా 3143 పరుగులు సాధించాడు. ఆసీస్ తరపున అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా పేరు పొందిన స్టీవ్ వాకు యాషెస్‌లో కెప్టెన్‌గా మంచి రికార్డు ఉంది. అతని కెప్టెన్సీలో ఆస్ట్రేలియా రెండుసార్లు యాషెస్ ట్రోఫీని నెగ్గడంతో పాటు అతని కెప్టెన్సీలో యాషెస్‌లో తొమ్మిది మ్యాచ్‌లు ఆడి ఎనిమిది మ్యాచ్‌ల్లో విజయాలు అందుకోవడం విశేషం.

స్టీవ్ స్మిత్:ప్రస్తుతం బ్రాడ్‌మన్ రికార్డును అందుకోగల సత్తా కేవలం స్టీవ్ స్మిత్‌కు మాత్రమే ఉంది. ఈ శకంలో బెస్ట్ టెస్టు క్రికెటర్‌గా పేరు పొందిన స్మిత్ యాషెస్‌లో 32 టెస్టుల్లో 3044 పరుగులు బాదాడు. తాజాగా జరగనున్న సిరీస్‌లో స్టీవ్‌స్మిత్ కీలకం కానున్నాడు. బీభత్సమైన ఫామ్‌లో ఉన్న స్మిత్ ఇంగ్లండ్ బౌలర్లకు తలనొప్పిగా తయారయ్యాడు. ఒక్కసారి క్రీజులో కుదురుకున్నాడంటే ఔట్ చేయడం మహా కష్టం.

డేవిడ్ గోవర్ఇంగ్లండ్ దిగ్గజం డేవిడ్ గోవర్ యాషెస్‌లో 38 టెస్టులాడి 3037 పరుగులు చేశాడు.

# ట్రోల్స్ పట్టించుకోలేదు.. హాలిడే మూడ్‌లో రోహిత్ శర్మ



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రస్తుతం హాలిడే మూడ్‌లో ఉన్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో 209 పరుగుల తేడాతో ఓడిన టీమిండియా రెండోసారి రన్నరప్‌గా నిలిచింది.దీంతో రోహిత్ కెప్టెన్సీపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించి వేరే వాళ్లకు బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని అభిమానులు ట్రోల్స్, మీమ్స్‌తో రెచ్చిపోయారు.అయితే వెస్టిండీస్‌తో జూలైలో జరగనున్న టెస్టు సిరీస్‌కు రోహిత్ కెప్టెన్‌గా ఉంటాడని బీసీసీఐ స్పష్టం చేసింది. అయితే విండీస్ టూర్‌లో అతను చేసే ప్రదర్శన ఆధారంగా రోహిత్ కెప్టెన్సీ భవితవ్యం తేలనుంది. కానీ రోహిత్ శర్మ మాత్రం? అభిమానుల ట్రోల్స్, మీమ్స్ పట్టించుకోకుండా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కు వెళ్లిపోయాడు.గత ఐదు నెలలుగా విరామం లేకుండా క్రికెట్ ఆడిన రోహిత్.. విండీస్‌తో సిరీస్ ప్రారంభమయ్యేలోపు వెకేషన్‌ను బాగా ఎంజాయ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ సందర్భంగా భార్య రితికా.. కూతురు సమైరాతో కలిసి దిగిన ఫోటోను రోహిత్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నాడు. అయితే ఫోటో మాత్రమే షేర్ చేసిన రోహిత్ ఎలాంటి క్యాప్షన్ జత చేయలేదు.

# లెమన్ ఆయిల్ శరీరానికి అద్భుత శక్తిని ఇస్తుంది



అంటు వ్యాధుల చికిత్సకు పురాతన కాలం నుండి నిమ్మకాయ నూనెను రోమన్లు ????మరియు ఈజిప్షియన్లు ఉపయోగిస్తున్నారు. దీనిని సిట్రస్ లెమన్ ఆయిల్ అని కూడా పిలుస్తారు, ఇది నిమ్మకాయల చర్మం నుండి తీయబడుతుంది. ఈ నూనె మీ మనస్సు మరియు శరీరాన్ని ప్రశాంతపరుస్తుంది. లిమోనెన్ అనే సమ్మేళనం ఉండటం వల్ల నూనెకు రిఫ్రెష్ సువాసన వస్తుంది.సుమారు 1000 నిమ్మ తొక్కల నుండి నూనెను తీయడం ద్వారా ఒక పౌండ్ నిమ్మ నూనెను తయారు చేస్తారు. ఈ నూనె అనేక ఆరోగ్య మరియు సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది చుండ్రు, చర్మ రుగ్మతలు, ఊబకాయం మరియు నిద్రలేమి వంటి అనేక సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. నిమ్మకాయ ముఖ్యమైన నూనెలో యాంటీ ఫంగల్, క్రిమినాశక మరియు రుమాటిక్ లక్షణాలు ఉన్నాయి. నిమ్మ నూనెను ఉపయోగించడం వల్ల కొన్ని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి.చర్మ సంరక్షణ ప్రయోజనాలు మీ చర్మం యాంటీమైక్రోబయల్ ఏజెంట్లకు బాగా ప్రతిస్పందిస్తుంది మరియు నిమ్మకాయ ముఖ్యమైన నూనె అందుబాటులో ఉన్న అన్ని ముఖ్యమైన నూనెలలో అత్యంత శక్తివంతమైన యాంటీమైక్రోబయల్ ఏజెంట్. అందువల్ల, ఇది మొటిమలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది అల్సర్‌లకు దారితీసే ఇతర చర్మ వ్యాధులను కూడా నివారిస్తుంది. నిమ్మ నూనె బలమైన రుమాటిక్ లక్షణాలను కలిగి ఉంది, ఇది మీ చర్మాన్ని బలోపేతం చేస్తుంది. ఫలితంగా, చర్మం వదులుగా మారకుండా చేస్తుంది మరియు వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది. ఇది డల్ స్కిన్‌కి మెరుపును తిరిగి తీసుకురాగలదు. నిమ్మ నూనె కూడా మీ చర్మంలో అదనపు నూనెను తగ్గించడంలో సహాయపడుతుంది.ఈ ముఖ్యమైన నూనెలు గురక నుండి ఉపశమనాన్ని అందిస్తాయిఈ ముఖ్యమైన నూనెలు గురక నుండి ఉపశమనాన్ని అందిస్తాయిఆందోళన సమస్యలకు పరిష్కారంనిమ్మ నూనెను డిఫ్యూజర్‌కి జోడించినప్పుడు మరియు అరోమాథెరపీకి ఉపయోగించినప్పుడు శాంతపరిచే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది ఒత్తిడి, అలసట, భయము, మైకము, ఆందోళన మరియు నాడీ ఉద్రిక్తత వంటి అనేక మానసిక సమస్యలకు సహాయపడుతుంది. కాబట్టి రోజు చివరిలో ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా మరియు ప్రశాంతంగా ఉంచుతుంది. ఇది మీ మనస్సును రిఫ్రెష్ చేయడానికి మరియు మరింత సానుకూలంగా ఆలోచించడానికి మీకు సహాయం చేస్తుంది. నిమ్మకాయ నూనె కూడా మానసిక చురుకుదనం మరియు ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.ఔనీ ావనీనితినిణ ఆజీఎ: మీరు సిగరెట్ తాగుతారా? ఈ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి..ఔనీ ావనీనితినిణ ఆజీఎ: మీరు సిగరెట్ తాగుతారా? ఈ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి..రోగనిరోధక శక్తిని పెంచుతుందిమీ రోగనిరోధక వ్యవస్థ మీ శరీరాన్ని వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఇది మీ శరీరంలో అత్యంత ముఖ్యమైన వ్యవస్థ. అందువల్ల, దానిని ఆరోగ్యంగా ఉంచడం ప్రాధాన్యతనివ్వాలి. నిమ్మ నూనెలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ అని పిలుస్తారు. ఇది మీ శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. ఇది మీ రోగనిరోధక వ్యవస్థను కూడా బలపరుస్తుంది.మీకు పానీ పూరీ ఇష్టమా?అయితే మీకు ఓ హెచ్చరిక!మీకు పానీ పూరీ ఇష్టమా?అయితే మీకు ఓ హెచ్చరిక!ఆస్తమా సమస్యకు మంచిదినిమ్మ నూనె మీ శ్వాసకోశ వ్యవస్థకు చాలా మంచిది. ఎందుకంటే ఈ నూనెను డిఫ్యూజర్‌లో ఉంచిన తర్వాత పీల్చడం వల్ల మీ నాసికా రంధ్రాలు మరియు సైనస్‌లు శుభ్రపడతాయి. ఇది మీ శ్వాస యొక్క మొత్తం నాణ్యతను మెరుగుపరుస్తుంది మరియు ఆస్తమా వంటి శ్వాసకోశ రుగ్మతలను నివారిస్తుంది. అదనంగా, నిమ్మ నూనె మీ ఛాతీ లేదా ముక్కు నుండి శ్లేష్మం తొలగించడానికి సహాయపడుతుంది మరియు మీ శ్వాసకోశ పనితీరును మెరుగుపరుస్తుంది.నిద్రకు ఉపకరిస్తుందిమీకు నిద్రలేమి లేదా ఇతర సమస్యలు ఉంటే మీకు సరైన నిద్ర రాకుండా చేస్తుంది, నిమ్మకాయ నూనె మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీరు దానిని డిఫ్యూజర్‌కు జోడించి, పీల్చుకుంటే, దాని ఉపశమన లక్షణాల కారణంగా మీరు నిద్రపోవడానికి సహాయపడుతుంది. మీరు డిఫ్యూజర్‌ని ఉపయోగించకూడదనుకుంటే, మీ దిండుకు కొన్ని చుక్కల నిమ్మ నూనెను జోడించండి.కడుపు నొప్పిని తొలగిస్తుందికడుపు నొప్పి కొన్నిసార్లు సరిగ్గా నిల్వ చేయకపోతే ఇతర శారీరక కార్యకలాపాలను ప్రభావితం చేస్తుంది. అదనంగా, వారు చాలా అసౌకర్యంగా ఉంటారు. నిమ్మ నూనె ఒక కార్మినేటివ్. ఇది అజీర్ణం, ఆమ్లత్వం, మలబద్ధకం మరియు బాధాకరమైన కడుపు నొప్పి వంటి వివిధ కడుపు సమస్యలను పరిష్కరించడానికి మీకు సహాయపడుతుంది. ఇది శక్తివంతమైన యాంటీమైక్రోబయాల్ కాబట్టి, మీ జీర్ణవ్యవస్థ యొక్క మొత్తం పనితీరుకు అంతరాయం కలిగించే బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారించడంలో నిమ్మ నూనె ప్రయోజనకరంగా ఉంటుంది.జుట్టు యొక్క ప్రయోజనాల కోసం నిమ్మకాయ ముఖ్యమైన నూనె మీ జుట్టుకు చాలా మంచిది. ఇది బలమైన రుమాటిక్ లక్షణాలను కలిగి ఉన్నందున, ఇది మీ చర్మాన్ని బలపరుస్తుంది మరియు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. ఇది హెయిర్ టానిక్‌గా బాగా పని చేస్తుంది మరియు మీ జుట్టు షైన్ మరియు మరింత బలాన్ని ఇస్తుంది. నిమ్మ నూనె బలమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది. ఈ కారణంగా, ఇది చుండ్రు మరియు పేనులకు కూడా మంచి నివారణగా పరిగణించబడుతుంది.బరువు తగ్గటానికి నిమ్మ నూనెలో కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. అందుచేత దీన్ని వండేటప్పుడు ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీర బరువు పెరగదు. అదనంగా, నిమ్మరసం మీ ఆకలిని తీర్చడానికి కూడా సహాయపడుతుంది. ఇది అతిగా తినడం మరియు మీ మొత్తం ఆహారాన్ని నాశనం చేసే అవకాశాలను పూర్తిగా తగ్గిస్తుంది.జ్వరం తగ్గడానికి నిమ్మకాయ ఎసెన్షియల్ ఆయిల్ ఉపయోగించడం వల్ల మరొక ప్రసిద్ధ ప్రభావం ఏమిటంటే ఇది మీ జ్వరం మరియు ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది బలమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉందినిమ్మ నూనెకు దుష్ప్రభావాలు మరియు అలెర్జీలు నిమ్మకాయ ముఖ్యమైన నూనె పూర్తిగా సేంద్రీయమైనది మరియు ఎటువంటి ముఖ్యమైన దుష్ప్రభావాలు లేవు. అయితే, గర్భిణీ మరియు పాలిచ్చే స్త్రీలు దీనిని నివారించాలి.

# మీ ముఖాన్ని తెల్లగా చేసుకోవాలనుకుంటున్నారా? బియ్యం పిండిని ఇలా అప్లై చేయండి

ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని సాధించడం చాలా మంది కోరిక, మీరు అంగీకరించలేదా? మీరు దానిని సాధించడానికి అనేక ఖరీదైన సెలూన్ చికిత్సలతో కూడా ప్రయోగాలు చేసి ఉండవచ్చు. అదంతా వృథా అయిపోయిందా?చింతించకండి! సహజసిద్ధంగా మెరిసే చర్మాన్ని పొందే రహస్యం మీ వంటగదిలోనే ఉందని చెబితే మీరు నమ్ముతారా? అవునా? అప్పుడు, ముందుకు సాగండి!అన్నం మన రెగ్యులర్ డైట్‌లో భాగం మరియు మన రుచి మొగ్గలను చక్కిలిగింతలు పెడుతుంది. అయితే ఈ సాధారణ భారతీయ గృహోపకరణం చర్మ సంరక్షణ అంశంగా కూడా అద్భుతంగా ఉంటుందనే వాస్తవం మీకు తెలుసా?ఇది విటమిన్ బి మరియు ఫెరులిక్ యాసిడ్ వంటి అనేక పోషకాల యొక్క గొప్ప మూలం, మరియు ఇది చర్మం యొక్క ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆఎజ ఫేస్ ప్యాక్‌లను తయారు చేయడానికి, మీరు బియ్యం పిండిని ఉపయోగించవచ్చు.బియ్యప్పిండి అన్నం పొడి లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తుంది. ఇది నిజానికి తేలికపాటి పదార్థం మరియు మీరు దీన్ని మీ చర్మ సంరక్షణ దినచర్యలో భాగంగా ఖచ్చితంగా ఉపయోగించవచ్చు కానీ ప్యాచ్ టెస్ట్ చేయడం ఎల్లప్పుడూ సిఫార్సు చేయబడింది.ఇది వివిధ రకాల చర్మ సమస్యలను పరిష్కరించడానికి మీరు సహజమైన లేదా ఇంట్లో తయారుచేసిన ఫేస్ ప్యాక్‌లలో జోడించగల మేజిక్ పదార్థం - ప్రకాశవంతమైన మరియు మెరిసే చర్మాన్ని పొందడం నుండి మొండి టాన్‌ను తొలగించడం లేదా ముఖంపై రంగు మారడం లేదా మచ్చలను తొలగించడం వరకు, ఇది అన్నింటినీ చేస్తుంది. !కాబట్టి, మేము కొన్ని అద్భుతమైన ఆఎజ బియ్యం పిండి ఫేస్-ప్యాక్‌లను జాబితా చేసాము, ఇవి సులభంగా తయారు చేయగలవు మరియు మీ చర్మానికి అద్భుతాలు చేయగలవు. అయితే మొదట, కొన్ని ప్రాథమిక విషయాలను ఇక్కడ తెలుసుకుందాం..మీ చర్మం అందానికి బియ్యం పిండిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలురైస్ ఫేస్ ప్యాక్ ప్రయోజనాలుమేము చెప్పినట్లుగా, బియ్యం పిండి సహాయంతో తయారు చేసిన ఫేస్ ప్యాక్‌లో వివిధ పోషకాలు పుష్కలంగా ఉంటాయి, చర్మం ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఈ మేజిక్ పదార్థం యొక్క మరికొన్ని ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి, ఇవి మీ చర్మ సంరక్షణకు దీన్ని జోడించేలా చేస్తాయి! యాసిడ్ పుష్కలంగా ఉంటుంది, ఇది బియ్యం పిండికి దాని సన్‌స్క్రీన్ లక్షణాలను ఇస్తుంది. వృద్ధాప్య సంకేతాలపై పనిచేసే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మొటిమల రూపాన్ని తగ్గిస్తుంది.చర్మ రంధ్రాలను బిగించి, అదనపు నూనెను గ్రహిస్తుంది. చర్మం యొక్క మృదుత్వం మరియు స్థితిస్థాపకతను మరింతగా నిర్వహించే కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ స్వభావం ఉన్నందున చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. మీ స్కిన్ డల్ గా కనబడుతోందా..ఈ చిట్కాలతో డల్ పోగొట్టి, మెరిసే ముఖాన్ని అందిస్తాయి..మీ స్కిన్ డల్ గా కనబడుతోందా..ఈ చిట్కాలతో డల్ పోగొట్టి, మెరిసే ముఖాన్ని అందిస్తాయి.. ఆఎజ రైస్ ఫ్లోర్ ఫేస్ ప్యాక్‌లు మేము పందెం వేస్తున్నాము, ఇప్పుడు మీరు మీ రోజువారీ



చర్మ సంరక్షణ దినచర్యలో బియ్యం పిండిని ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకోవాలనుకుంటున్నారు. మీరు దీన్ని ఎలా వాడాలో తెలియజేయడానికే ఇక్కడ ఉన్నాము! మీరు ప్రయత్నించగల కొన్ని ఆఎజ బియ్యం పిండి ఫేస్ ప్యాక్ లు ఇక్కడ ఉన్నాయి. కాబట్టి, ముందుకు సాగండి మరియు ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని సాధించడానికి ఈ ప్రభావవంతమైన ఫేస్ ప్యాక్‌లను ఎక్కువగా ఉపయోగించుకోండి. వేడి వాతావరణంలో ఇలా చేయడం వల్ల ముఖం మరింత కాంతివంతంగా, అందంగా మారుతుందివేడి వాతావరణంలో ఇలా చేయడం వల్ల ముఖం మరింత కాంతివంతంగా, అందంగా మారుతుంది బియ్యం పిండి, శెనగ పిండి మరియు తేనె ఫేస్ ప్యాక్ బియ్యపు పిండి మచ్చలు, ముడతలు, మచ్చలు మరియు పిగ్మెంటేషన్‌పై ప్రభావవంతంగా పనిచేస్తుంది, శనగ పిండి మీ చర్మానికి శుభ్రపరిచే ఏజెంట్‌గా పనిచేస్తుంది మరియు ఆరోగ్యకరమైన మరియు ప్రకాశవంతమైన చర్మాన్ని నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. బియ్యం పిండిలో తేనెను జోడించడం వల్ల మీ చర్మాన్ని లోపలి నుండి తేమగా మార్చే దిశగా అడుగులు వేయవచ్చు. మీరు రోజ్‌వాటర్‌ని కూడా జోడించవచ్చు, ఇది మీ ముఖానికి సహజమైన కాంతిని ఇస్తుంది. కళ్ల చుట్టూ ఉన్న మొండి డార్క్ సర్కిల్స్ పోవటం లేదా? దానికి సంబంధించిన మార్గాలు ఇవే.!కళ్ల చుట్టూ ఉన్న మొండి డార్క్ సర్కిల్స్ పోవటం లేదా? దానికి సంబంధించిన మార్గాలు ఇవే.! ఒక గిన్నెలో 2 టేబుల్ స్పూన్ల బియ్యం పిండిని తీసుకోండి. గిన్నెలో 2 టేబుల్ స్పూన్ల శెనగపిండిని వేసి బాగా కలపాలి. ఇప్పుడు, 3 టీస్పూన్ల తేనె జోడించండి. ఇంకా, పేస్ట్ స్మూత్ గా చేయడానికి రోజ్ వాటర్ జోడించండి. మీ ముఖం మరియు మెడకు ఈ మిశ్రమాన్ని వర్తించండి. మీ ముఖం మీద 15-20 నిమిషాలు ఉంచండి. దానిని గోరువెచ్చని నీటితో కడిగేయండి. ఆశించిన ఫలితాలను పొందడానికి కనీసం వారానికి ఒకసారి ఈ ఫేస్ ప్యాక్‌ను అప్లై చేయండి.

# సిగరెట్ మానేయాలంటే.. ఈ హోమ్ రెమెడీస్ ఫాలో అవ్వండి..




ప్రతి సంవత్సరం మార్చి నెలలో రెండో బుధవారం రోజున నేషనల్ నో స్మోకింగ్ డే జరుపుకుంటారు. ఈ ఏడాది మార్చి 9వ తేదీన వచ్చింది. ఈరోజున పొగతాగడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ.. ఆరోగ్యంపై అవగాహన కల్పించే దినోత్సవంగా జరుపుకుంటారు. ఎవరైతే పొగతాగడం మానేయాలని అనుకుంటారో.. వారికి సాయం చేయడమే నో స్మోకింగ్ డే ఉద్దేశ్యం.మొట్టమొదట నో స్మోకింగ్ డేను 1984లో జరిపారు. ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను రూపొందిస్తూ.. పొగతాగడం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ ప్రచారం చేస్తారు.సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులు నాశనం అవుతాయని చాలా మందికి తెలుసు. ఆస్తమా, క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. ఒక్కసారి సిగరెట్ కు బానిసలుగా మారారంటే దాని నుండి బయటపడటం చాలా కష్టం. అయితే కొన్ని హోమ్ రెమెడీస్ మరియు ఆయుర్వేదిక్ చిట్కాలు ఫాలో అవ్వడం ద్వారా ధూమపానం అలవాటు నుండి సులభంగా బయటపడొచ్చు. ఈ సందర్భంగా ధూమపానం మానేయడానికి ఎలాంటి నివారణలు పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం...లెమన్ ఆయిల్ శరీరానికి అద్భుత శక్తిని ఇస్తుంది...ఎండిన అల్లం..మీకు ధూమపానం అలవాటు ఎక్కువగా ఉండి.. వీరు మీ వ్యసనం నుండి బయటపడాలంటే.. మీరు మీతో పాటు ఊరగాయ పొడి అల్లం ఉంచుకోవాలి. మీకు పొగాకు లేదా దాని ఉత్పత్తులను వాడాలని అనిపించినప్పుడల్లా ఈ అల్లం నమలండి. నెమ్మదిగా మీకు పొగతాగడం అనే వ్యసనం నుండి బయటపడతారు.ఎక్కువగా నీరు..మీ శరీరంలో నుండి విషాన్ని తొలగించడంలో నీరు చాలా ఉపయోగకరంగా పని చేస్తుంది. మీరు ధూమపానం మానేయాలంటే.. ప్రతిరోజూ భోజనం చేయడానికి ముందు కనీసం 15 నిమిషాల ముందు ఒక గ్లాసు నీరు తాగితే జీవక్రియ రేటు అదుపులో ఉంటుంది. ఈ కారణంగా మీరు పొగతాగడం వంటి అలవాటును క్రమంగా మానేయడం ప్రారంభమవుతుంది. లిక్వోరైస్ నమలండి..మీకు సిగరెట్ తాగాలని మైండ్లో ఆలోచన వచ్చినప్పుడల్లా, లిక్వోరైస్ ను నమలండి ఇలా రెగ్యులర్ గా చేయడం వల్ల మీకు పొగాకు ఉత్పత్తులను తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.వేసవిలో ఈ రోగాల బారిన పడకూడదంటే.. ఈ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి..సోంప్ గింజలు..మీకు పొగాకు ఉత్పత్తులను తీసుకోవాలని కోరిక కలిగినప్పుడల్లా మీరు కొన్ని సోంప్ గింజలను నమలండి. అలాగే ఆకుకూరలను ఎక్కువగా తినండి. ఇలా క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీరు పొగాకు తాగడం అనే వ్యసనం నుండి బయటపడొచ్చు. త్రిఫలను తినండి..త్రిఫల తీసుకోవడం వల్ల మీ బాడీలో నుండి టాక్సిన్స్ క్లియర్ చేయబడతాయి. అంతేకాదు విషపూరిత పొగాకు ఉత్పత్తులను తీసుకోవాలనే కోరికను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు ప్రతి రాత్రి ఒక టేబుల్ స్పూన్ గోరువెచ్చని నీటిని తీసుకోవచ్చు. ఇది మంచి జీర్ణక్రియగా కూడా సహాయపడుతుంది.మూలికా టీ..జటాస్మి, చామంతి మరియు బ్రాహ్మిలను సమాన పరిమాణంలో కలపండి. వీటిని ఒక జాడీలో ఉంచండి. ఒక టేబుల్ స్పూన్ తో ఈ మిశ్రమాన్ని ఒక కప్పు గోరువెచ్చని నీటిలో ముంచి నెమ్మదిగా తాగాలి. ఇలా చేయడం వల్ల ధూమపానం చేయాలనే కోరికను అధిగమించేందుకు సహాయపడుతుంది.

# వేసవిలో ఈ దుర్మార్గపు వ్యాధులు; వీటిని కొద్దిగా గమనించుకోవాలి

వేసవి సెలవుల కాలం. అయినప్పటికీ, వేసవిలో చాలా వేడి మరియు తేమను తెస్తుంది, ఇది జెర్మ్స్ మరియు వ్యాధుల పెరుగుదలకు దారితీస్తుంది. కొన్ని వ్యాధులు వేసవిలో ఎక్కువగా వస్తుంటాయి. ఇది వేడి కారణంగా ఉంది. మితిమీరిన వేడి శరీర ఉష్ణోగ్రతకు అంతరాయం కలిగిస్తుంది మరియు శరీరానికి ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. వేడి స్ట్రోకులు మరియు చెమటలు మీ ఆరోగ్యానికి సవాలుగా మారవచ్చు. ఎండాకాలంలో మీజిల్స్, జాండిస్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. వేసవి వ్యాధులు రాకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇక్కడ కొన్ని సాధారణ వేసవి వ్యాధులు మరియు నివారణ చిట్కాలు ఉన్నాయి. సన్ బర్న్ సన్ బర్న్ సన్ బర్న్ యొక్క కొన్ని లక్షణాలు చర్మం ఎర్రగా మారడం, కొద్దిగా తల తిరగడం మరియు అలసట. సూర్యరశ్మి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి, ఎండలోకి వెళ్లడానికి 20 నిమిషాల ముందు మీ శరీరం యొక్క బహిర్గత ప్రదేశాలలో సన్‌స్క్రీన్ లోషన్‌ను రాయండి. ఔనీ ావనీనితినిణ ఆజీఎ: మీరు సిగరెట్ తాగుతారా? ఈ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి..ఔనీ ావనీనితినిణ ఆజీఎ: మీరు సిగరెట్ తాగుతారా? ఈ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి.. వడ దెబ్బ వడ దెబ్బ హీట్ స్ట్రోక్ మరొక సాధారణ వేసవి అనారోగ్యం. చికిత్స చేయకుండా వదిలేస్తే ప్రాణాంతకం కావచ్చు. హీట్ స్ట్రోక్ యొక్క లక్షణాలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వేగవంతమైన పల్స్, అధిక శరీర ఉష్ణోగ్రత మరియు గందరగోళం. మధ్యాహ్నం బయటకు వెళ్లడం మానుకోండి. ఏ కూరగాయలు మీ రక్తనాళాలను కాపాడతాయి మరియు గుండె జబ్బులను నివారిస్తాయో మీకు తెలుసా?ఏ కూరగాయలు మీ రక్తనాళాలను కాపాడతాయి మరియు గుండె జబ్బులను నివారిస్తాయో మీకు తెలుసా? విషాహార విషాహార వేడి వేసవి నెలల్లో, ఆహారం త్వరగా పాడైపోతుంది. ఆహార విషాన్ని నివారించడానికి, మిగిలిపోయిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి. ఆహారం చెడిపోకుండా బాగా ఉడికించాలి. వేడి వాతావరణంలో ఇలా చేయడం వల్ల ముఖం మరింత కాంతివంతంగా, అందంగా మారుతుందివేడి వాతావరణంలో ఇలా చేయడం వల్ల ముఖం మరింత కాంతివంతంగా, అందంగా మారుతుంది అతిసారం అతిసారం వేసవిలో ఆహారం త్వరగా పాడైపోవడంతో విరేచనాలు సర్వసాధారణం. కలుషిత ఆహారం తినడం, అసురక్షిత నీరు తాగడం వల్ల డయేరియా వస్తుంది. అతిసారం రాకుండా ఉండాలంటే ఉడికించిన నీరు మాత్రమే తాగాలి. వంట చేయడానికి ముందు కూరగాయలను బాగా కడగాలి. చర్మం వాపు చర్మం వాపు వేసవిలో, చర్మంపై దద్దుర్లు పిల్లలు మరియు పెద్దలలో ఒక సాధారణ సమస్య. ఒక వ్యక్తి చాలా చెమట పట్టినప్పుడు ఇది సాధారణంగా జరుగుతుంది. దీన్ని నివారించడానికి మార్గం తరచుగా స్నానం చేయడం, తరచుగా బట్టలు మార్చుకోవడం మరియు బిగుతుగా ఉండే దుస్తులు ధరించకుండా ఉండటం. చికెన్‌పాక్స్ చికెన్‌పాక్స్ వేసవిలో వచ్చే వ్యాధుల్లో చికెన్‌పాక్స్ ఒకటి. ఇది ఎరుపు మరియు కొంచెం దద్దుర్లు రూపంలో ప్రారంభమవుతుంది మరియు అధిక జ్వరంతో కూడి ఉంటుంది. ఇది పిల్లలు మరియు రోగనిరోధక శక్తి లేని వ్యక్తులలో సర్వసాధారణం మరియు వేసవిలో ఒక అంటు వ్యాధి. తట్టు తట్టు మీజిల్స్ మరొక సాధారణ వేసవి అనారోగ్యం. మీజిల్స్‌కు కారణమయ్యే పారామిక్సోవైరస్ వేసవిలో వేగంగా సంతానోత్పత్తి చేస్తుంది. ప్రారంభ లక్షణాలు దగ్గు, అధిక జ్వరం, గొంతు నొప్పి మరియు కళ్ళు ఎర్రగా ఉంటాయి. తరువాతి దశలలో, చిన్న తెల్లటి మచ్చలు మరియు మీజిల్స్ దద్దుర్లు శరీరం అంతటా కనిపిస్తాయి. కామెర్లు కామెర్లు కామెర్లు నీటి ద్వారా సంక్రమించే సాధారణ వ్యాధి. ఇది హెపటైటిస్ ం యొక్క ఫలితం కావచ్చు, ఇది ప్రధానంగా కలుషితమైన ఆహారం మరియు నీటి వినియోగం వల్ల వస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే, వ్యాధి కాలేయం యొక్క పనితీరును ప్రభావితం చేస్తుంది మరియు పిత్తం యొక్క అధిక ఉత్పత్తిని కలిగిస్తుంది. టైఫాయిడ్ టైఫాయిడ్ టైఫాయిడ్ మరొక సాధారణ వేసవి అనారోగ్యం. టైఫాయిడ్ అనేది నీటిలో సంక్రమించే వ్యాధి, ఇది సోకిన బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించినప్పుడు సంభవిస్తుంది. విపరీతమైన జ్వరం, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి మరియు బలహీనత వంటి లక్షణాలు ఉంటాయి. టైఫాయిడ్‌ను నివారించడానికి, మీరు అపరిశుభ్రమైన ప్రదేశాలలో తినడం మానుకోవాలి మరియు వ్యాధికి వ్యతిరేకంగా టీకాలు వేయాలి. గవదబిళ్లలు గవదబిళ్లలు వేసవిలో పిల్లలకు వచ్చే మరో అంటు వ్యాధి గవదబిళ్లలు. ఇది ప్రకృతిలో అంటువ్యాధి. వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు ఇది వ్యాపిస్తుంది. లాలాజల గ్రంథి యొక్క లక్షణాలు ఉబ్బిన లాలాజల గ్రంథులు, కండరాల నొప్పులు, జ్వరం, తలనొప్పి, ఆకలి లేకపోవడం మరియు బలహీనత.






# వరుణ్ తో అలా సరదాగా సామ్..



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత తన కెరీర్ విషయంలో చాలా జాగ్రత్తగా ఆచి తూచి అడుగులు వేస్తోంది. తాను ఎంచుకునే సినిమాలు వెబ్ సిరీస్ లతో కెరీర్ ని ఉన్నతంగా మార్చుకుంటోంది. మొన్నటి వరకు కేవలం దక్షిణాదికే పరిమితమైన ఆమె ఇప్పుడు బాలీవుడ్ హాలీవుడ్ వైపు అడుగులు వేస్తోంది. అంతకముందు ఫ్యామిలీ మ్యాన్ 2లో నటించి బాలీవుడ్ లో తన కెరీర్ ని ప్రారంభించింది.కాగా తాజాగా సిటాడెల్ ఇండియన్ వర్షన్ లో నటిస్తోంది. ఈ వెబ్ సిరీస్ లో భాగంగా ఆమె ప్రస్తుతం సైబీరి?యాలో షూటింగ్ లో బిజీగా ఉంది. కాగా ఆ షూటింగ్ సమయంలో కూడా ఆమె బాగా ఎంజాయ్ చేస్తోందని తెలుస్తోంది. మొన్నటికి మొన్న తాను మంచి మూడ్ లో ఉన్నానంటూ ఆనందంతో ఫోటోలు షేర్ చేసింది. అంతకు ముందు వరుణ్ ధావన్ తో కలిసి పబ్ కి వెళ్లిన ఆమె అక్కడ తన పాటకు డ్యాన్సులు కూడా వేసింది.తాజాగా వరుణ్ ధావన్ తో కలిసి ఆమె కేఫ్ కి వెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ డెలిషియస్ కేక్ ని ఎంజాయ్ చేస్తోంది. దానికి సంబంధించిన ఫోటోని వరుణ్ ధావన్ షేర్ చేయగా ఫోటోలు వైరల్ గా మారాయి. ఆమె కేక్ ని ఆస్వాదిస్తుంటే వరుణ్ ఆమెను చూసి నవ్వుతున్నాడు. వర్క్ గ్యాప్ లో అంటూ వరుణ్ ఆ ఫోటోకి క్యాప్షన్ ఇవ్వడం విశేషం.ఆ ఫోటోలో వరుణ్ బ్లూ షర్ట్ ధరించగా సమంత బ్లాక్ టాప్ లో అందంగా కనిపించింది.ఇక ఈ సిటాడెల్ ఇండియన్ వర్షన్ కి రాజ్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ కూడా వీరీ నుంచే వచ్చింది. అప్పుడు ఆ వెబ్ సిరీస్ లో అవకాశం ఇచ్చిన వారు ఇప్పుడు సిటాడెల్ లో ప్రధాన పాత్ర కోసం సమంతను తీసుకున్నారు. సిటాడెల్ ఒరిజనల్ వర్షన్ లో ఆ పాత్ర ప్రియాంక చోప్రా చేయడం విశేషం. బాగా క్లిక్ అయిన ఈ వెబ్ సిరీస్ ని వీరు మళ్లీ భారతీయ భాషల్లో రీమేక్ చేస్తున్నారు.ఇదిలా ఉండగా సమంత ఖుషీ సినిమా షూటింగ్ ఇటీవల పూర్తి చేసుకుంది. ఈ మూవీకి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తుండగా విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్నాడు. ఈ మూవీ త్వరలోనే విడుదలకు సిద్ధంగా ఉంది.గతంలో శివ నిర్వాణ దర్శకత్వంలో సమంత మజిలీ సినిమాలో నటించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. హాలీవుడ్ ప్రాజెక్టులను కూడా చేజిక్కించుకొని తన కెరీర్ లో దూసుకుపోతోంది.



## టాలీవుడ్: ఏప్రిల్ సెకండ్ వీక్ కూడా తుస్సే..




గత నెల టాలీవుడ్ ఇండస్ట్రీకి పెద్దగా కలిసిరాలేదు. చిన్న సినిమాలు చాలా రిలీజ్ అయిన వాటి లో ఏవీ కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ఒక్క మేమ్ ఫేమస్ సినిమా మాత్రమే బ్రేక్ ఎవెన్ సాదించింది. అలాగే బిచ్చగాడు సీక్వెల్ గా వచ్చిన బిచ్చగాడు 2 కూడా అతి కష్టం మీద బ్రేక్ ఎవెన్ అందుకుంది. మిగిలిన సినిమాలు అన్ని రెండో రోజుకే థియేటర్స్ ఖాళీ అయిపోయిన పరిస్థితి ఏర్పడింది.ఇక ఏప్రిల్ మొదటి రెండు వారాలు కూడా టాలీవుడ్ కి సక్సెస్ పడలేదు. రెండో వారంలో శుక్రవారం విమానం అన్ స్టాపబుల్ టక్కర్ సినిమాలు ప్రేక్షకుల ముందుకి వచ్చాయి. టక్కర్ అన్ స్టాపబుల్ సినిమాలు అయితే మొదటి ఆట నుంచే డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నాయి. ఇక విమానం కంటెంట్ బాగుందనే అభిప్రాయం ఆడియన్స్ నుంచి వచ్చిన స్క్రీన్ ప్లే పరంగా ప్రేక్షకుల కి అంతగా కనెక్ట్ కాలేదు. దీంతో ఈ సినిమా కి పెద్దగా ఆదరణ లేదు.ఈ మూడు చిత్రాలు బ్రేక్ ఎవెన్ అందుకోవడం గగనమనే మాట వినిపిస్తోంది. డిజిటల్ ఖర్చులు కూడా రావడం కష్టమే అనే మాట వినిపిస్తోంది. ఇక ఇప్పుడు హోప్ మొత్తం ప్రభాస్ ఆదిపురుష్ చిత్రం పైనే ఉంది. ఈ నెల 16న ఈ మూవీ పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే నార్త్ ఇండియా లో ఆదిపురుష్ అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి.ఇక తెలుగు రాష్ట్రా లలో కూడా మొదలు అవుతున్నాయి. ఈ అడ్వాన్స్ బుకింగ్స్ కి ఏ రేంజ్ లో ఆదరణ వస్తుందనేది క్లారిటీ వస్తే మూవీకి రెస్పాన్స్ ఎలా ఉండొచ్చు ఒక అంచనాకి రావొచ్చు. ట్రేడ్ పండితులు అయితే ఆదిపురుష్ మూవీ కచ్చితంగా ఇండస్ట్రీ రికార్డులు తిరగరాస్తుందని భావిస్తున్నారు.రామాయణం కథ ఆధారం తెరకెక్కిన చిత్రం ఆదిపురుష్ కావడంతో కచ్చితంగా ప్రేక్షకుల కి కనెక్ట్ అవుతుందని చిత్ర యూనిట్ కూడా ఎక్స్ పెక్ట్ చేస్తోంది. మరి నెక్స్ట శుక్రవారం టాలీవుడ్ జాతకం ఎలా ఉండబోతోందనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

## సూపర్ స్టార్ నుండి అరుదైన గిఫ్ట్ పొందిన మిల్కీ బ్యూటీ

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది. కెరీర్ ఆరంభం లో కాస్త ఒడిదొడుకులు ఎదుర్కొన్నా కూడా హ్యాపీ డేస్ నుండి ఈ అమ్మడి యొక్క కెరీర్ పూర్తిగా మారి పోయింది. వరుస గా సినిమాలు చేస్తూ టాలీవుడ్ లోని దాదాపు అందరు హీరో లతో సినిమాలు చేసే అవకాశం దక్కించుకున్న విషయం తెల్సిందే.కేవలం తెలుగు సినిమా ల్లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈమె ఎన్నో సినిమాల్లో నటించింది. ఈ మధ్య కాలంలో యంగ్ స్టార్ హీరోలు తమన్నా వైపు చూడటం లేదు. అయినా కూడా తగ్గకుండా సీనియర్ హీరో లతో కూడా నటిస్తూ బిజీ గా ఉంది. తెలుగు లో భోళా శంకర్ సినిమా లో నటించిన ఈ అమ్మడు తమిళం లో సూపర్ స్టార్ రజినీకాంత్ కు జోడీ గా జైలర్ సినిమా లో నటించిన విషయం తెల్సిందే.ఇటీవలే రజినీకాంత్ జైలర్ షూటింగ్ ను మిల్కీ బ్యూటీ పూర్తి చేసుకుంది. సాధారణంగా రజినీకాంత్ తన సినిమా లో నటించిన వారికి రాఘవేంద్ర స్వామి విగ్రహంను బహుమానంగా ఇస్తాడు. తమన్నా కు రాఘవేంద్ర స్వామి విగ్రహం తో పాటు ఒక ఆధ్యాత్మిక పుస్తకం ను కూడా అందించడం జరిగిందట.తాజాగా సోషల్ మీడియా ద్వారా మిల్కీ బ్యూటీ తమన్నా ఆ విషయాన్ని చెప్పుకొచ్చింది. రజినీకాంత్ సర్ తన కు ఇచ్చిన ఒక పుస్తకం అత్యంత ఉపయోగదాయం అన్నట్లుగా చెప్పుకొచ్చింది. అంతే కాకుండా ఆ పుస్తకం అందుకున్నందుకు అదృష్టవంతురాలి గా భావిస్తున్నట్లుగా కూడా పేర్కొంది.మొత్తానికి రజినీకాంత్ వంటి సూపర్ స్టార్ చేతుల మీదు గా అరుదైన గిఫ్ట్ ను అందుకున్న మిల్కీ బ్యూటీ చాలా లక్కీ అంటూ అభిమానులు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


## మాస్ రాజా థ్రిల్లింగ్ 'ఈగల్'




రవితేజ నటిస్తోన్న మూవీ టైటిల్ ఎనౌన్స్ మెంట్ టీజర్ తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. వాంటెడ్ పెయింటర్ అని పేపర్ క్లిప్స్ ఓ గోడకి అతికించి ఉంటాయి. ఒక పెయింటర్ ని పట్టుకోవడానికి ఇంత పెద్ద టీమ్ రా ఏజెన్సీ అంటూ సెటైరికల్ గా ఓ అమ్మాయి క్వశ్చన్ చేయడంతో టీజర్ స్టార్ట్ చేస్తే పెయింటరా? పత్తి పండించే రైతు ఆ సామి? దినాము పంట గురించే ఆలోచన అని డైలాగ్స్ తో మరో యాంగిల్ గా క్యారెక్టర్ గురించి రిప్రజెంట్ చేశారు.వెంటనే కొంత మంది చూపు మనిషి ఊరిపి ఎప్పుడు ఆగాలో డిసైడ్ చేసే చూపు అని నవదీప్ డైలాగ్ చెప్పించి యాక్షన్ మోడ్ లో టీజర్ ని నడిపించారు. అనుపమ పరమేశ్వరన్ ని ఫ్రేమ్ లోకి తీసుకొచ్చి ఒక మనిషి చుట్టూ ఇన్ని కథలు ఏంటి. ఒక వ్యక్తికి ఇన్ని అవతారాలేంటి అనే డైలాగ్ తో ఓ లేక్ దగ్గర టోపీ తీసుకుంటున్న హీరో క్యారెక్టర్ ని సగం రివీల్ చేసి వెంటనే ఒక గ్రద్ద ఆకాశంలో ఎగడం చూపించారు. వెంటనే బులెట్ గ్రద్ద లా మారి ఎగురుతూ ఈగల్ టైటిల్ ని చీల్చుకుంటూ వెళుంది.దీంతో మూవీ టైటిల్ రివీల్ అవుతుంది. ఈ టీజర్ తర్వాత రవితేజ లుక్ ని రివీల్ చేశారు. ఓవరాల్ గా టైటిల్ ఎనౌన్స్ మెంట్ టీజర్ మాత్రం చాలా ఇంటరెస్టింగ్ గా థ్రిల్లింగ్ గా ఉండటం విశేషం. ఈ మూవీలో హీరో క్యారెక్టర్ లో ఏదో కొత్తగానే ఆవిష్కరించే ప్రయత్నం దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని చేయడం విశేషం. సీనియర్ హీరోయిన్ మధుబాల రా ఏజెంట్ హెడ్ గా చూపించారు.అలాగే కావ్యా థాపర్ ఓ కీలక పాత్రలో కనిపిస్తోంది. ఓవరాల్ గా ఇప్పటి వరకు రవితేజ కెరియర్ లో టచ్ చేయని ఇంటరెస్టింగ్ లైన్ తో ఈ మూవీ ఉండబోతోందని తెలుస్తోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ మూవీని భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇక డవ్ జద్ ఈ సినిమాతో మ్యూజిక్ డైరెక్టర్ గా టాలీవుడ్ కి పరిచయం అవుతున్నారు. సంక్రాంతి కానుకగా ఈ సినిమాని రిలీజ్ చేయబోతున్నట్లు టైటిల్ ఎనౌన్స్ మెంట్ టీజర్ ఫస్ట్ లుక్ పోస్టర్ తో కన్ఫర్మ్ చేశారు.

మాస్ మహారాజ్ రవితేజ జెట్ స్పీడ్ తో బ్యాక్ టూ బ్యాక్ ప్రాజెక్ట్స్ చేసుకుంటూ వెళ్లిపోతున్నాడు. కొత్తదనం ఉన్న కథలని ఎంపిక చేసుకుంటూ తనని తాను సరికొత్తగా ఆవిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. హిట్ ఫ్లాప్ తో సంబంధం లేకుండా బలమైన కథలతో కమర్షియల్ ఎంటర్టైనర్ చిత్రాలు చేస్తూనే ప్రయోగాలకి కూడా పెద్ద పీట వేస్తున్నారు.ఇప్పుడు అలాంటి థ్రిల్లింగ్ కథాం శంతో ఈగల్ గా రాబోతున్నాడు.కార్తిక్ ఘటమనేని దర్శకత్వంలో మాస్ మహారాజ్

## గుంటూరు కారం.. ప్లాన్ మారిందట!




సూపర్ స్టార్ మహేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గుంటూరు కారం. ఈ మూవీ కి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈ మూవీకి సంబంధించి ఇటీవల సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఓ వీడియో రిలీజ్ చేయగా అది విపరీతంగా ఆకట్టుకుంది. అందులో మహేష్ గ్లింప్స్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. మూవీపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి.కాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ లేటెస్ట్ అప్ డేట్ బయటకు వచ్చింది. ఈ మూవీ ఇటీవల కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకోగా మో షెడ్యూల్ జూన్ 12వ తేదీన ప్రారంభం కావాల్సి ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల ఆ షెడ్యూల్ వాయిదా పడింది. ఈ షెడ్యూల్ జూన్ 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఎక్కువగా కనపడుతోంది.ఈ కొత్త షెడ్యూల్ హైదరాబాద్ లోనే జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ షెడ్యూల్ లో మహేష్ ఇతర ప్రధాన నటీనటుల మధ్య సీన్స్ చిత్రీకరించనున్నారని సమాచారం. ముఖ్యంగా యాక్షన్ సీన్స్ తెరకెక్కించే అవకాశం ఎక్కువగా ఉందని తెలుస్తోంది. కాగా ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్ ప్రకారం మహేష్ ఎంతో ఈజ్ తో చేయగల పాత్ర ఇది అని చూస్తుంటే అర్థమౌతోంది. మాస్ లుక్ లో మహేష్ ఫోటో కూడా తాజాగా విడుదల చేయగా ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు.టైటిల్ తో పాటు విడుదల చేసిన మహేశ్ బాబు గ్లింప్స్ వీడియో ఫ్యాన్స్ ను ఉర్రూతలూగిస్తోంది.ట్విట్టర్ లో పంచుకున్న టైటిల్ పోస్టు కేవలం గంట వ్యవధిలో 50 లక్షలకు పైగా వ్యూస్ రాబట్టింది. ఈ వ్యూస్ ని బట్టి మూవీ కి ఉన్న క్రేజ్ అర్థం చేసుకోవచ్చు. మహేష్ త్రివిక్రమ్ కాంబినేషన్ లో వస్తున్న మూడో సినిమా ఇది. దీంతో ఈ మూవీపై అభిమానులు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఈ గుంటూరు కారం సినిమాలో పూజా హెగ్డే శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు.ఎస్ రాధాకృష్ణ నిర్మాణ బాధ్యతలు చేపడుతున్నారు. కాగా ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ మాస్ మసాలా మూవీ సంక్రాంతి పండుగ కానుకగా జనవరి 13 2024న విడుదల కానుంది.

## ఆ వివాహ వేడుక లో మనోజ్-మౌనిక దంపతులు!



సీనియర్ నటి సుమలత కుమారుడి పెళ్లి ఇటీవల ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుక కు పలువురు సెలబ్రిటీలు హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు. సుమలత తో మంచి స్నేహం ఉన్న సెలబ్రిటీలంతా ప్రత్యేకంగా హాజరయ్యారు.ఈనేపథ్యంలో మంచు కుటుంబం నుంచి కూడా పలువురు హాజరైనట్లు తెలుస్తుంది. మంచు లక్ష్మి ప్రసన్న..మనోజ్-మౌనిక దంపతులు కూడా హాజరయ్యారు. తాజాగా వాళ్లకు సంబంధించిన ఫోటోలు కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి.లక్ష్మి ఎరుపు వర్ణం డిజైన్ లో ఆకర్షణీయంగా కనిస్తున్నారు. ఇక బ్లాక్ షూట్ లో మనోహరంగా ఉన్నారు. ఆయన భార్య మౌనిక కూడా ట్రెండీ గా మారిపోయారు. మనోజ్ తో పెళ్లి కి ముందు ఆమె ఓ రాజకీయ నేపథ్యం ఉన్న అమ్మాయిగా బాగా పాపులర్.దీంతో సాధారణ దుస్తుల్లోనే బయట ఎక్కువగా కనిపించేవారు. అయితే మనోజ్ తో వివాహం తర్వాత సెలబ్రిటీ హోదాని ఆస్వాదిస్తున్నారు. దీంతో పెళ్లి వేడుక కు కోసం మౌనిక ప్రత్యేకంగా ముస్తాబైనట్లు తెలుస్తుంది. మౌనిక డిజైనర్ దుస్తుల్లో ఫ్యాషన్ గా కనిపిస్తున్నారు.ఆమె ఎంపిక చేసుకున్న యాక్సరీస్ ప్రతీది మౌనిక ని ట్రెండీ లుక్ లో హైలైట్ చేస్తున్నాయి. ఈ ఫోటోల్ని మంచు లక్ష్మి ఇన్ స్టాలో పోస్ట్ చేసారు. ప్రస్తుతం అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. మనోజ్-మౌనిక వివాహం ఇటీవలే జరిగిన సంగతి తెలిసిందే.కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహం నిరాడంబరంగా జరిగింది. ఇక మనోజ్ మళ్లీ సినీ కెరీర్ పై దృష్టి పెడుతున్నారు. కొంత కాలం పాటు పలు కారణాల తో సినిమాల కు దూరంగా ఉన్న మనోజ్ మళ్లీ రీస్టార్ట్ అవుతున్నాడు.నటుడి గా ఎదిగేందుకు కొత్త ప్రయత్నాలతో రెట్టించిన ఉత్సాహంతో పనిచేయడానికి . మరి మౌనిక కూడా భర్త తరహా లోనే సినిమా లో ఏదో విభాగాన్ని ఎంచుకుని ముందుకొస్తార? అన్నది చూడాలి. ఇక మోహన్ బాబు ఇటీవలే తిరుపతి శ్రీనివాసుడి సాక్షిగా 100 కోట్ల బడ్జెట్ తో విష్ణు హీరో గా ఓ సినిమా నిర్మిస్తానని అన్నారు. అదే నిజమైతే మోహన్ బాబు కెరీర్ లో తొలి భారీ బడ్జెట్ చిత్రం అవుతుంది.



## తహసిల్దార్ ను సన్మానించిన వైసీపీ నాయకుడు నాగ ముని



ఆళ్ళగడ్డ తాలుకా రుద్రవరం జూన్16విభారె న్యూస్:- రుద్రవరం మండలం తహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన రవీంద్ర ప్రసాద్ ను హరినగరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సవరం నాగ ముని శుక్రవారం సన్మానించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ రవీంద్ర ప్రసాద్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం ను పురస్కరించుకొని శ్రీ సుంకులమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు జూన్ 16 విభారె న్యూస్.స్థానిక శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయంలో శుక్రవారం ను పురస్కరించుకొని ఉదయాన్నే శ్రీ సుంకులమ్మ అవ్వ కు అభిషేకం, అర్చన, అలంకరణ చేసి నిమ్మకాయల మాల తో అలంకరణ చేశారు అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. పై పూజా కార్యక్రమాలన్నీ ఆలయ పూజారి నాగరాజు దంపతులు నిర్వహించారు.

## పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా లాంతర్లతో ప్రదర్శన.

కర్నూలు జూన్ 16 విభారె న్యూస్. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలపై విపరీతమైన విద్యుత్ చార్జీల భారం మోపి సర్దుబాటు చార్జీల పేరుతో పేదలకు తీవ్ర అన్యాయం చేయుచున్న వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం. సుధాకర్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 7 గంటలకు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గల జాతిపిత మహాత్మా గాంధీ గారి విగ్రహం ముందు లాంతర్లతో నిరసన కార్యక్రమం జరుగును.కనుక ఈ కార్యక్రమమునకు ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కావలసినదిగా పిలుపునిచ్చారు.



# హంద్రీ,తుంగభద్ర నదుల అనుసంధాన ద్వారానే రైతులకు సాగునీరు.



- సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటేష్ ను కలిసిన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి.

కర్నూలు జూన్ 16 విభారె న్యూస్.ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని గోనెగండ్ల,ఎమ్మిగనూరు, నందవరం మండలాలలోని చెరువులను అనుసంధానిస్తూ హంద్రీ నది తుంగభద్ర నదులను అనుసందానం చేయడం ద్వారా ప్రతి గ్రామంలోని వ్యవసాయ భూములకు పూర్తి స్థాయిలో నీరు అందుతుందని హైదరాబాదు డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ,సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇ.వెంకటేశు అన్నారు.శుక్రవారం కర్నూలు లోని మౌర్య ఇన్ హోటల్ లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డితో ప్రొఫెసర్ ఇ.వెంకటేశు లు హంద్రీ ,తుంగభద్ర నదులు అనుసందానం పై చర్చించారు. వ్యవసాయ భూములకు నీటి పారుదల సౌకర్యాల గురించి ప్రస్తావించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని 3 మండలాలలో తరచూ కరువు తీవ్రత అధికంగా ఉండడం వలన గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యం వలసలు వెళుతున్నారు. వలసలు వెళ్ళకుండా వారు ఉన్న చోటనే ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి హంద్రీ నది, తుంగభద్ర నదులలో ప్రవహించే వరద నీటిని చెరువులలో గొలుసుకట్టు విధానం ద్వారా నిల్వ చేసుకోవడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులు పెరిగి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ప్రొఫెసర్ ఇ.వెంకటేశు ఇచ్చిన ఈ సలహా కు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి స్పందిస్తూ ఇప్పటికే నియోజకవర్గం లోని గంజహళ్ళి ,బైలుప్పల గ్రామాల మధ్య ఎత్తిపోతల పథకం మంజూరైంది. ప్రొఫెసర్ సలహా మేరకు దశలవారీగా నిర్మిస్తామని అన్నారు. ఈ 2 నదుల మధ్య ఉన్న వ్యవసాయదారులకు ఉన్న ప్రధానమైన నీటి సమస్యలను పరిష్కరించడానికి విస్తృతంగా చర్చిస్తామని కూడా ఎమ్మెల్యే అన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే గారు మీ తిరుమార్చుకోండి

బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు నల్లాల రాజేందర్

చొప్పదండి దళితబందు మీ స్వంత ఆస్తి కాదు మీ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులది కాదు ఇది ప్రజల సొమ్ము అని నల్లాల రాజేందర్ అన్నారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పొత్తూరి సురేష్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశానికి బీ ఎస్ పి పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు నల్లాల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం చొప్పదండి మండలం కోనేరుపల్లిలో 30 మంది బిఎస్పీలో చేరడం జరిగిందని వారిలో కొందరికి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న దళితబందు రావడం జరిగిందని అన్నారు..దళితబందు తీసుకున్నటువంటి లబ్దిదారులు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగాలని లేనియెడల దళితబందును రిటర్న్ చేయాల్సిందిగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మరియు అతని అనుచరులు బిఎస్పీలో చేరినటువంటి వారిని బెదిరింపులకు గురిచేసి వారిచేత మళ్ళీ బిఆర్ఎస్ కండువాలు కప్పడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు×తప్పకుండా రానున్న ఎన్నికల్లో మీ?రు ఎన్ని ప్రలోభాలు భయబ్రాంతులకు గురి చేసిన ప్రజలు నమ్మరని చొప్పదండి ఎమ్మెల్యే తీరు మార్చుకోవాలని లేకపోతే ప్రజలు మీ?కు తగిన గుణపాటం చెప్పి బిఎస్పీ అభ్యర్థిని గెలిపిస్తారని అన్నారు.ఇలాంటి చర్యలు మానుకోకపోతే ప్రజలు మిమ్మల్ని గ్రామాలలో తిరగనియ్యరని హెచ్చరించారు. గంగాధరలో ఎంపిక చేసిన డబుల్ బెదరూమ్ లబ్ధిదారులకు కనీసం స్థల సేకరణ చేయడం లేదని అన్నారు. గోపాల్ రావు పేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని

కనీసం వాటిని లబ్ధిదారులకు పంచకుండ ఉండడం ఎమ్మెల్యే చేతకాని తనానికి నిదర్శనం అని దీన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గమనించాలని అన్నారు.తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వం బిఎస్పీకి భయపడుతుందని ఆయన పేర్కొన్నారు.డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను ప్రగతిభవన్ కు పంపి మిమ్మల్ని ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ గంగాధర మండల అధ్యక్షులు పొత్తూరి సురేష్. ప్రధానకార్యదర్శి గజ్జెల సతీష్ గర్శకుర్తి గ్రామ బీ ఎస్ పి నాయకులు రేణికుంటా రమేష్ నెల్లి మహేష్ పలువురు బీ ఎస్ పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు తెలుగుదేశం పార్టీలో నయా జోష్

కీలక నేతలు పార్టీ నాయకులు కార్యకర్తల్లో ఎప్పుడు లేని ఉత్సాహం

బద్వేల్ బద్వేలు తెలుగుదేశం పార్టీలో నయా జోష్ నెలకొంది ఎప్పుడు లేని విధంగా పార్టీ కీలక నేతలు నాయకులు కార్యకర్తలు ఉత్సాహంతో ఉన్నారు ఇందుకు ప్రధాన కారణం బద్వేల్ లో జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర కారణమని చెప్పాలి బద్వేలు నియోజకవర్గం లో నాలుగు రోజులు పాటు నారా లోకేష్ పాదయాత్ర జరిగింది ఈ పాదయాత్రలో వేలాదిమంది ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ముఖ్యంగా బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన నారా లోకేష్ బహిరంగ సభకు ఎవరు కూడా ఊహించని స్థాయిలో ప్రజలు రావడంతోతెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఆశ్చర్యపోయారు బద్వేలు బద్దలైందా అన్ని రీతిలో ప్రజలు రావడం జరిగింది కొన్ని గంటల పాటు ట్రాఫిక్ స్తంభించి పోయింది మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువ నేత సతీష్ కుమార్ రెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నారా లోకేష్ పాదయాత్ర పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాదయాత్ర జరిగిన ప్రతిచోట ప్రజలు తండాపతండాలుగా తరలివచ్చారు ముఖ్యంగా మహిళలు యువత భారీ సంఖ్యలో రావడం జరిగింది ఏ విధంగా చూసినా నారా లోకేష్ పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలో భారీ విజయవంతం అయిందని చెప్పాలి వైకాపా అరాచక పాలన ను అంతం చేయడమే లక్ష్యంగా నారా లోకేష్ పాదయాత్ర సాగింది ఇదే విషయాన్ని నారా లోకేష్ ప్రతి సమావేశంలోనూ చెబుతూ వచ్చారు రాయలసీమలో 124 రోజులు పాటు నారా లోకేష్ పాదయాత్ర జరిగింది 1587 కిలోమీటర్ల వరకు ఆయన పాదయాత్ర చేశారు నారా లోకేష్ పాదయాత్రలో లక్షలాది మందిని కలుస్తూ వచ్చారు ఆయన నేరుగా ప్రజల కష్టాలు తెలుసుకున్నారు ప్రజల కష్టాలు వింటూ వారికి అన్ని విధాలుగా భరోసా ఇచ్చారు పాదయాత్రకు ఎవరు ఊహించని స్థాయిలో స్పందన వచ్చింది పాదయాత్రను అడ్డుకునేందుకు వైకాపా అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ లోకేష్ పట్టుదలతో ముందుకు సాగారు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 577 కిలోమీటర్లు ఉమ్మడి అనంతపురం జిల్లాలో 28 రోజుల్లో 303 కిలోమీటర్లు ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40 రోజుల్లో 507 కిలోమీటర్లు

ఉమ్మడి కడప జిల్లాలో 16 రోజుల్లో 200 కిలోమీటర్లు ఆయన పాదయాత్ర చేశారు 44 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 108 మండలాలు 948 గ్రామాల మీదుగా ఆయన పాదయాత్ర సాగింది కడపలో మిషన్ రాయలసీమను నారా లోకేష్ ప్రకటించారు యువ గళం పాదయాత్ర చిత్తూరు జిల్లాను దాటకముందే జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం నాయకులు కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపింది ప్రతి 100 కిలోమీటర్లకు ఒక వరాన్ని ప్రకటిస్తూ బహిరంగ సభల్లో వైకాపా ఎమ్మెల్యేల అవినీతిని ఎండగట్టారు తెలుగుదేశం పార్టీ పాలనలో చేసిన అభివృద్ధి వైకాపా పాలనలో జరిగిన అవినీతి నష్టాలపై నారా లోకేష్ సెల్ఫీ సవాలు విసిరారు పాదయాత్రలో నారా లోకేష్ సవాళ్లు ప్రజలను ఆలోచింప చేసే విధంగా ఉన్నాయి

## చోరీ సొత్తును స్వాధీనపరచుకున్న రామచంద్రపురం పోలీసులు

రామచంద్రాపురం ఈ నెల 8 వ తారీకు మాచవరం గ్రామానికి చెందిన నల్లమిల్లి దారారెడ్డి రామచంద్రపురంలో ఎస్బిఐ, హెచ్డిఎఫ్సి బ్యాంకుల్లో డ్రా చేసిన 3,55000 సొమ్ము ను హోండా యాక్టివా బండిలో పెట్టి పార్కింగ్ చేసి ఏ టి ఏం లోపటికి వెళ్ళగా హోండా యాక్టివా మోటారు సైకిల్ డిక్కీ ని గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ తాళంచెవి తో ఓపెన్ చేసి దానిలో ఉన్న 3,55000 నగదును నిందితులు అపహరించారు. దీనిపై రామచంద్రపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. వాహనాలు తనిఖీల్లో భాగంగా ఉత్తరప్రదేశ్ కు చెందిన ముఖేష్ కుమార్, రోహిత్ కుమార్ లను అదుపులోకి తీసుకుని వారిని విచారించగా నగదు అపహరించినట్లు నిందితులు వెల్లడించారు. వారి వద్ద నుంచి 3.55 లక్షల నగదును రికవరీ చేసినట్లు రామచంద్రపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు. పలు చోరీ కేసులలో ఇరువురు ప్రధాన నిందితులుగా ఉన్నట్లు డిఎస్పి మీడియాకి వెల్లడించారు

## బడి బయట పిల్లలు బడిలో ఉండాలి.

- సిఆర్పిఎఫ్ కన్వీనర్ డాక్టర్ ఈ. లింగన్న.



పెద్ద కడుబూరు జూన్ 16 విభారె న్యూస్.స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు సిఆర్పిఎఫ్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఈ లింగన్న వలస వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సిఆర్పిఎఫ్ కర్నూలు జిల్లా కన్వీనర్ డాక్టర్ ఈ లింగన్న స్వయంగా వెళ్లి పెద్ద కడుబూరు బీసీ హాస్టల్లో చేర్పించారు.ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ బడి బయట పిల్లలు బడిలో ఉండాలని పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అందులో భాగంగా మీ పిల్లలు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని కన్వీనర్ అన్నారు. ఈ సందర్భంగా బోడబండ గ్రామానికి చెందిన కురువ సోమేశ్ అనే విద్యార్థి తండ్రి మాట్లాడుతూ నేను నిత్యం హైదరాబాద్ కు వలస వెళ్లే వాడినని మా పిల్లవాణ్ణి చేర్పించినందుకు మాకు చాలా సంతోషంగా ఉ ందని ఆయన అన్నారు. అదేవిధంగా పెద్దకడు బూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి మాట్లాడుతూ మీ పిల్లలు క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులు అయినా మీరు కూడా నెల నెలకు వచ్చి మీ పిల్లల్ని బాగోగులు చూసుకొని వెళ్లాలని పాఠశాల హెచ్ఎం రామ్మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాయి, చరణ్, కార్తీక్, ఆకాష్, రాజశేఖర్, మనోజ్ కుమార్, నంద, మోహన్ కృష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి భక్తులకు వడ ప్రసాదం.

గతంలో ఆగిన వడను మళ్ళీ భక్తులకు అందుబాటులోకి తెచ్చిన కార్యనిర్వహణాధికారి లవన్న.



శ్రీశైలం జూన్ 16 విభారె న్యూస్. శ్రీశైలం మహాక్షేత్రంలో భక్తులకు సౌకర్యార్థం దేవస్థానం వడ ప్రసాదాన్ని అందుబాటులోకి తెచ్చింది ప్రసాదాల విక్రయ కేంద్రాల ద్వారా లడ్డు, పులిహోర ప్రసాదాలతో పాటు ఇక నుండి భక్తులు వడ ప్రసాదాన్ని కూడా కొనుగోలుకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న అందుబాటులోకి తెచ్చారు 45 గ్రాముల గల ఈ వడ ప్రసాదం ధర రూ 20 లుగా దేవస్థానం నిర్ణయించింది గతంలో వడను దేవస్థానం విక్రయించిన అనివార్య కారణాలవల్ల నిలుపుదల అయినది.శుక్రవారం మళ్లీ వడ ప్రసాద విక్రయం ప్రారంభ సందర్భంగా ప్రసాదాల విక్రయ కౌంటర్ల వద్ద శ్రీస్వామి అమ్మవార్ల చిత్రపటానికి పూజాదికాలు జరిపి వడ ప్రసాద విక్రయాలు కార్యనిర్వణాధికారి లవన్న ప్రారంభించారు. ఈ వడను దేవస్థానం ఈవో ఎస్.లవన్న స్వయంగా వడ ప్రసాదాలను కొనుగోలు చేసి విక్రయాలను ప్రారంభించి ఈవో లవన్న మాట్లాడుతూ భక్తుల రద్దీకనుగుణంగా ఎప్పటికప్పుడు వడ ప్రసాదాలను తయారు చేస్తూ భక్తులకు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఈవో లవన్న ఆదేశించారు.

## ప్రతిభకు పురస్కారం

రామచంద్రాపురం ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యా ర్థులు తమ ప్రతిభ పాటవాలతో పాటు సృజనాత్మకతను మరింత పెంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆకాంక్షించారు. మంత్రి రామచంద్రపురం నియోజవర్గం పరిధిలోని జగనన్న ఆణిముత్యాలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిం చేందుకు రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కళాశాలలో చదివే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే ఉద్దేశ్యంతో ప్రోత్సాహకరమైన విధానాలు అవలంబిస్తున్నారన్నారు. వీటిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసి మరింతగా రాణించి తమ ప్రతిభ పాటవాలతో అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారిని సింధు సుబ్రహ్మణ్యం లతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటర్, టెన్త్ లలో ప్రతిభ కనబరిచిన 8 మందికి మొదటి బహుమతిగా 15,000 రూపాయలు, రెండవ బహుమతిగా 10,000 మూడవ బహుమతిగా 5వేల రూపాయల నగదు పురస్కారంతోపాటు శాలువా, ప్రశంసా పత్రం అందించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190